ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి
కడప జిల్లా వార్తలు
5
ఆదివారం 28 ఏప్రిల్ 2024

టీడీపీ మద్దతుదారుడిపై దాడి

● బాధితులను పరామర్శించిన పుత్తా



రిమ్స్‌లో బాధితులను పరామర్శిస్తున్న పుత్తా నరసింహారెడ్డి

కడప (ఎన్జీఆర్ సర్కిల్), ఏప్రిల్ 27: కమలాపురం మండలంలోని కోగటం గ్రామంలో టీడీపీ మద్దతుదారుడు మోపూరి యల్లారెడ్డిపై శనివారం గుర్తు తెలియని దుండగులు దాడి చేశారు. సుమారు 12 మంది ఒక స్కార్పియో వాహనంలో, నాలుగు ద్విచక్ర వాహనాలపై వచ్చి రాడ్లు, రాళ్లతో దాడి చేస్తుండగా అడ్డుకున్న యల్లారెడ్డి సతీమణి మోపూరి లతాతో పాటు లక్ష్మి నారాయణరెడ్డిపై సైతం దాడికి పాల్పడ్డారు. బాధితులను చికిత్స కోసం కడప రిమ్స్‌కు తరలించారు. దీనిపై బాధితులు రిమ్స్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వీరశివారెడ్డి ఆయన కుమారుడు అనిల్‌కుమార్‌రెడ్డి ప్రోద్బలంతో కోగటంకు చెందిన జొన్నవరం నరసింహారెడ్డి మరో 12 మంది దాడి చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. తమకు వారి నుంచి ప్రాణహాని ఉందని రక్షణ కల్పించాలని కోరారు. ఎన్నికల్లో తమకు ఇష్టమొచ్చిన వారికి ఓటేస్తామన్నందుకు మమ్మల్ని వ్యతిరేకిస్తావా అంటూ దౌర్జన్యం చేశారన్నారు. ఈ వ్యవహారంపై రిమ్స్ ఔట్‌పోస్టు హెడ్ కానిస్టేబుల్ భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ తమకు బాధితులు ఫిర్యాదు చేశారని ఆ మేరకు కేసు నమోదు చేశామన్నారు.

విషయం తెలుసుకున్న కమలాపురం ఇన్‌చార్జి పుత్తా నరసింహారెడ్డి రిమ్స్‌లోని క్షతగాత్రులను పరామర్శించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. కోగటంలో వీరశివారెడ్డి ఈ ఏడాదిలోనే మూడుపార్టీలు మారారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తున్నారని, ఇందులో భాగంగా ప్రజలను భయభ్రాంతులకు చేసేందుకు దాడి చేశారన్నారు. ఈ విషయాన్ని ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకుపోతామన్నారు. కోగటంలో ప్రశాంత వాతావరణంలో ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు నిర్వహించేందుకు తాము కృషి చేస్తామన్నారు. బాధితులను పరామర్శించిన వారిలో పుత్తా లక్ష్మిరెడ్డి, కిశోర్‌కుమార్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఎన్నికల్లో ఘర్షణలకు పాల్పడితే చర్యలు తప్పవు

● ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్

ఖాజీపేట/ప్రొద్దుటూరు క్రైం, ఏప్రిల్ 27: ఎన్నికల్లో ఘర్షణలకు పాల్పడితే చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ అన్నారు. శనివారం మండల పరిధిలోని దుంపలగట్టులో క్రిటికల్ పోలింగ్, ఫ్యాక్షన్-డి పోలింగ్ కేంద్రాలను పరిశీలించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఓటరు స్వచ్ఛందంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని, అందుకు పోలీసులు అన్ని ఏర్పాట్లు చేశారన్నారు. ఘర్షణలకు పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం మైదుకూరు నియోజకవర్గ పోలీసు అధికారులకు సమావేశం నిర్వహించి సూచనలు, సలహాలు ఇచ్చారు.

ప్రణాళికబద్ధంగా విధులు నిర్వర్తించాలి

సార్వత్రిక ఎన్నికలు స్వేచ్ఛగా ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రణాళికబద్ధంగా విధులు నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ ఆదేశించారు. శనివారం ప్రొద్దుటూరు ఐఎంఏ హాల్‌లో అసెంబ్లీ పోలీస్ అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు, ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గత ఎన్నికల్లో నేరాలకు పాల్పడ్డవారిపై, మద్యం, నగదుతో ఓటర్లను ప్రలోభపెట్టేవారిపై, ట్రబుల్ మాంగర్స్, రౌడీషీటర్ల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. ఏదైనా సంఘటన జరిగినపుడు ప్రత్యేక ఉన్నతాధికారులకు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో డీఎస్పీలు వెంకటేశు, మురళీధర్, ఎస్బీ ఇన్‌స్పెక్టర్ రాజు, ఎలక్షన్ సెల్ ఇన్‌స్పెక్టర్ వినయ్‌కుమార్‌రెడ్డి, సీఐలు, ఎస్ఐలు, సెక్టార్ పోలీసులు, స్పెషల్ బ్రాంచ్ పోలీసులు పాల్గొన్నారు.




దుంపలగట్టులో ప్రజలకు సూచనలు ఇస్తున్న ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్

కొప్పర్తిపై గొప్పలు

"కొప్పర్తి పారిశ్రామికవాడతో ఉద్యోగాల విప్లవం సృష్టిస్తున్నాం. ఇక్కడ నెలకొల్పబోయే పరిశ్రమలతో రాయలసీమ రూపురేఖలే మారిపోతాయి" అంటూ సీఎం జగన్ 2021 డిసెంబరు 23న కొప్పర్తిలో వైఎస్సార్ జగనన్న మెగా ఇండస్ట్రియల్ హబ్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో చెప్పారు. ఇక్కడ ప్రఖ్యాతిగాంచిన పరిశ్రమలు ఇంకా వస్తాయని చెప్పారు. సెల్‌ఫోన్ల తయారీ, కేబుల్స్, పవర్‌బ్యాంకులు, ల్యాప్‌టాప్, సీసీకెమెరా, టీవీలు, ఎలక్ట్రిక్ బస్సుల తయారీ కంపెనీలు వస్తాయంటూ చెప్పుకొచ్చారు. కొప్పర్తిలో 75వేల మందికి ఉద్యోగాలు వస్తాయని చెప్పుకొచ్చారు. ఒక్క డిక్సన్‌లోనే ప్రత్యక్షంగా పరోక్షంగా 3వేల మందికి ఉపాధి దొరుకుతుందని చెప్పారు. దీనిని జిల్లా వాసులు నమ్మారు. అయితే రెండేళ్లు దాటిన తరువాత చూస్తే జగన్‌వి గాలి మాటలు అని తేలింది. సీఎం శంకుస్థాపన చేసిన పరిశ్రమల్లో ఒక్క డిక్సన్ కంపెనీ మాత్రమే ప్రారంభమైంది. మిగతా అరకొర కంపెనీలు ఏర్పాటైనా వాటిలో 20 మందిలోపే పనిచేస్తున్నారు. కొప్పర్తిపై జగన్ అండ్ కో కొండంత రాగం తీసి రెండేళ్ల తరువాత చూస్తే కూని రాగం కూడా తీయలేని పరిస్థితి నెలకొంది.

● పారిశ్రామిక విప్లవం సృష్టిస్తున్నామంటూ డాంబికాలు
● కొప్పర్తి పారిశ్రామికవాడలోనే 75వేలమందికి ఉద్యోగాలంటూ కలరింగ్
● రాయలసీమ రూపురేఖలే మారిపోతాయంటూ బడాయి
● సెల్‌ఫోన్, ల్యాప్‌టాప్, టీవీ, ఎలక్ట్రికల్ బస్సుల తయారీ కంపెనీలంటూ ప్రచారం..
● వచ్చింది మాత్రం.. ఒక్క డిక్సన్ కంపెనీనే ● ఇదీ జగన్ హామీల అమలుతీరు



కొప్పర్తి పారిశ్రామిక వాడలో కంపెనీలు ఏర్పాటు కాకపోవడంతో ఖాళీగా ఉన్న వందల ఎకరాల స్థలం



(కడప-ఆంధ్రజ్యోతి): తాము అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ విడుదల చేస్తామని ప్రతిపక్ష నేత హోదాలో జగన్ హామీ ఇచ్చి అధికారం చేపట్టాక దగా చేసిన విషయం తెలిసిందే. రాష్ట్ర ప్రజలనే కాదు.. తన సొంత జిల్లా వాసులనూ పరిశ్రమల పేరిట సీఎం దగా చేశారు. జిల్లాకు వచ్చిన వివిధ సందర్భాల్లో ప్రత్యక్షంగా పరోక్షంగా జిల్లాలో అన్ని పరిశ్రమల ద్వారా 1.50 లక్షల ఉద్యోగాలు వస్తాయని గొప్పలు చెప్పారు. ఎంతో డాంబికంగా చెప్పిన ఉక్కు ఫ్యాక్టరీ రెండుసార్లు శంకుస్థాపనలకే పరిమితమైంది. గోపవరం సెంచురీ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసినా అక్కడ స్థానికేతరులకే ఉద్యోగాలు ఉన్నాయి. కొప్పర్తిని మెగా ఇండస్ట్రియల్ హబ్ చేస్తామన్న హామీ సైతం గాలిలో కలిసిపోయింది.

ఎలక్ట్రికల్ బస్సుల పరిశ్రమ ఎక్కడ

కొప్పర్తి పారిశ్రామికవాడలో ఎలక్ట్రికల్ బస్సు పరిశ్రమ ఏర్పాటు చేసినట్లు ఖాసిన్ ఈ మొబిలిటీ ప్రైవేటు లిమిటెడ్ సంస్థ సీఎం జగన్ సమక్షంలో ఒప్పందం కుదుర్చుకున్నట్లు ప్రకటించారు. స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు కూడా ఆ ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. రూ.386.3 కోట్లతో ఎలక్ట్రికల్ బస్సులు, చార్జింగ్ తదితర ఉపకరణాలు తయారు చేసే విధంగా ఒప్పందం కుదుర్చుకున్నారు. ఇందులో రూ.286.23 కోట్లతో ఎలక్ట్రికల్ బస్సులు, రూ.100 కోట్లతో చార్జింగ్ ప్లాంటు ఏర్పాటు చేయాలనుకున్నారు. 1200 మందికి ఉద్యోగ ఉపాధి వస్తుందన్నారు. ఇందుకోసం ఆ సంస్థకు 50 ఎకరాలు కేటాయిస్తామని జగన్ చెప్పుకొచ్చారు. అయితే ఇంతవరకు ఆ ఎలక్ట్రికల్ బస్సు పరిశ్రమ ఊసే లేదు. అలాగే వెయ్యికోట్లతో గార్మెంట్ పరిశ్రమలు కూడా లేవు. కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన మినిస్ట్రీ టెక్స్‌టైల్ సంస్థ పీఎం మిత్ర పథకం ద్వారా ఏర్పాటు చేసే ఈ గార్మెంటు సంస్థలో కేంద్రం 30 శాతం మౌలిక వసతుల కోసం, రాష్ట్రం 70 శాతం కలిపి వెయ్యికోట్లతో టెక్స్‌టైల్స్ సంస్థ ఏర్పాటు చేస్తామని చెప్పుకొచ్చారు. అయితే ఈ పరిశ్రమ కడపలో కాకుండా తమిళనాడు వెళ్లినట్లు తెలుస్తోంది.

కొప్పర్తి పారిశ్రామికవాడపై అదిగో పరిశ్రమ, ప్రభు త్వంతో ఒప్పందాలు కుదుర్చుకున్నాం అంటూ జగన్ పత్రికలో తాటికాయంత అక్షరాలతో వార్తలు వేసుకున్నారు. కేవలం సీఎం జగన్ శంకుస్థాపన చేసిన కం పెనీల్లో డిక్సన్ కంపెనీ మాత్రమే మొదలైంది. ఇక్కడ ప్రత్యక్షంగా 1200 మందికి ఉపాధి దొరుకుతుంది. ఇక మిగతా వాటిలో ఏ కంపెనీ కూడా ముందడుగు వేయలేదు. కొన్ని ఫార్మ కంపెనీలు ఉన్నా అక్కడ 20 మందికి మించి ఉద్యోగాలు లేవని చెప్పారు.

నిరుద్యోగుల్లో నిరాశ

జగన్ సీఎం కాగానే ఆరు నెలలకే జమ్మలమడుగు వద్ద స్టీలు ఫ్యాక్టరీకి శంకుస్థాపన చేశారు. తర్వాత రెండేళ్లకు కొప్పర్తి పారిశ్రామికవాడలో పరిశ్రమలు అంటూ హడావుడి చేశారు. ఇవన్నీ వస్తే ఉద్యోగాలు దొరుకుతాయని నిరుద్యోగులు సంబరపడ్డారు. అయితే జగన్ ఐదేళ్ల పాలనలో కడపలో డిక్సన్, గోపవరంలో సెంచురీ, పులివెందులలో ఓపరిశ్రమ మాత్రమే వచ్చా యి. గోపవరం సెంచురీ పార్కులో జగన్ చెప్పినట్లు స్థానికులకు 75 శాతం ఉద్యోగాలు ఇవ్వలేదని చెబుతున్నారు. పరిశ్రమలు వస్తాయి వస్తాయి అంటూ కేక లు వేసి.. పట్టుమని పది పరిశ్రమలు కూడా లేకపోవడం నిరుద్యోగులను నిరుత్సాహానికి గురిచేసింది. జగన్ హామీలు ఇచ్చి ఐదేళ్లుగా తమను నమ్మించి మోసం చేశారని వాపోతున్నారు.

ఎట్టెట్టా?

కొప్పర్తి పారిశ్రామికవాడలో 6700 ఎకరాల భూమి ఉంది. ఇది రాష్ట్రంలోనే పెద్దపారిశ్రామికవాడ. 540 ఎకరాల్లో ఎలక్ట్రానిక్ మేనిఫ్యాక్చరింగ్ క్లస్టర్, 3167 ఎకరాల్లో మెగా ఇండస్ట్రియల్ హబ్‌ను జగన్ సీఎం అయిన తరువాత 23 డిసెంబరు 2021న ఏర్పాటు చేశారు. ఇందుకోసం రూ.1581 కోట్లతో రోడ్లు, విద్యుత్ సౌకర్యం, చెట్లు, ఇతర మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. ఇవన్నీ పూర్తయితే రాయలసీమ రూపురేఖలే మారిపోతాయని చెప్పుకొచ్చారు. కొప్పర్తిలో జాతీయ, అంతర్జాతీయ కంపెనీలు ఏర్పాటు చేస్తామన్నారు.

● రూ.100 కోట్ల వ్యయంతో సెల్‌కాన్ రిజల్యూట్ ఎలక్ట్రానిక్స్ పరిశ్రమ ఏర్పాటు చేస్తామన్నారు. స్మార్ట్ ఫోన్లు, ట్యాబ్‌లు, పీసీ యాక్ససరీస్, సెట్‌టాప్ బాక్స్‌లు, గిగాబైట్, ఎథర్‌నెట్, ఆప్టికల్ నెట్‌వర్క్ తయారవుతుందన్నారు.. 1500 మందికి ఉపాధి దొరుకుతుందన్నారు.

● అస్రం టెక్నికల్ భాగస్వామి చంద్రహాస్ ఎంటర్‌ప్రైజెస్ రూ.109 కోట్లు వ్యయంతో ఇక్కడ పవర్ బ్యాంకు, కేబుళ్లు, చార్జర్లు, హెడ్‌ఫోన్లు, డిజిటల్ బోర్డులు తయారు చేస్తామన్నారు. 1300 మందికి ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పారు.

● యూటీఎస్‌పీఎల్ కంపెనీ ఏర్పాటుతో 500 మందికి ఉద్యోగాలు, మొబైళ్లు, చార్జర్లు ఇతరత్రా తయారు చేస్తామన్నారు.

● వీవీడీఎస్ టెక్నాలజీస్ వారు రూ.365 కోట్లతో పెట్టుబడితో యూనిట్ ఏర్పాటు చేస్తారని 5400 మందికి ఉద్యోగాలు ఇస్తారని చెప్పారు. ఇందులో 5జీ, ఏఐ, ఎంఐ, బ్లాక్ చెయిన్, బిగ్‌డేటా, అనాలజిక్స్ రంగంలో ఉత్పత్తులు తయారు చేస్తామని ప్రకటించారు.

● ఇక బ్లాక్ పెప్పర్, హార్మోనీ కంపెనీలు రూ.1800 కోట్లు పెట్టుబడి పెడతాయి. పెద్దసంఖ్యలోఉపాధి అవకాశాలు వస్తాయని హామీ ఇచ్చారు.

● రూ.70 కోట్లతో ఏర్పాటు చేసే వర్చువల్ మేజ్ సాక్టీస్ ప్రైవేటు లిమిటెడ్‌కు శంకుస్థాపన చేశారు. 1300 మందికి ఉద్యోగాలు వస్తాయన్నారు.

● రూ.100 కోట్లతో చానెల్‌ప్లే ప్రైవేటు లిమిటెడ్ సంస్థ ఆడియో సిస్టం భాగాలు ఉత్పత్తి చేస్తుందని, 2వేల మందికి ఉద్యోగాలు వస్తాయని చెప్పారు.

● రూ.300 కోట్లతో వీవీడీన్ అనే మరో సంస్థ సొల్యూషన్, ఎలక్ట్రానిక్ మేనిఫ్యాక్చరింగ్, బోర్డు ఔట్‌సోర్సింగ్ ఏర్పాటుకు సిద్ధమైంది. ఇందులో 6600 మందికి ఉద్యోగాలు వస్తాయని చెప్పారు. వీటన్నంటికీ సీఎం జగన్ 23 డిసెంబరు 2021న శంకుస్థాపన చేశారు. టెక్నోడమ్ టీవీలు, వాషింగ్‌మెషిన్‌లు ఇవి కాకుండా మరో 1200మందికి ఉద్యోగాలు కల్పించే ఎంఎస్ఎంఈఈలకు శిలాఫలకం వేశారు.

ప్రభుత్వ ఉద్యోగాలన్నీ భర్తీ చేస్తాం

● ఉద్యోగ కల్పనకు టీడీపీ కట్టుబడి ఉంది
● టీడీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి

కడప (ఎర్రముక్కపల్లె), ఏప్రిల్ 27: ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలన్నీ భర్తీ చేస్తామని.. ఉద్యోగ కల్పనకు టీడీపీ కట్టుబడి ఉందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆర్.శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం ఏపీ నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో కడపకు విచ్చేసిన నిరుద్యోగ చైతన్య బస్సుయాత్రకు ఆయన మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ 40 లక్షల మంది నిరుద్యోగ యువతకు కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిక జగన్‌రెడ్డి ప్రభుత్వం ఐదేళ్లుగా జాబ్ క్యాలెండరు ఇవ్వకుండా.. పోలీసు రిక్రూట్‌మెంటు జరపకుండా, మెగా డీఎస్సీ వదలకుండా నిరుద్యోగులను మోసం చేశారన్నారు. నిరుద్యోగ యువత జీవితాలతో చెలగాటమాడుతున్న జగన్ ప్రభుత్వాన్ని గద్దెదించేందకు యువత సంసిద్ధం కావాలని పిలుపునిచ్చారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక ప్రభుత్వశాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలన్నీ భర్తీ చేస్తామని, ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెడరు విడుదల చేయడంతో పాటు మెగా డీఎస్సీ నిర్వహిస్తామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో ఏపీ నిరుద్యోగ జేఏసీ కన్వీనరు సిద్దిక్, టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొజ్జ తిరుమలేశ్, జీఆర్ఎస్‌వైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి డీఎం ఓబులేసు, టీఎన్ఎస్ఎఫ్ నేతలు పాల్గొన్నారు.



నిరుద్యోగ జేఏసీ బస్సుయాత్రకు మద్దతు తెలుపుతున్న శ్రీనివాసరెడ్డి



నేడు ఏపీసెట్

కడప (ఎర్రముక్కపల్లె), ఏప్రిల్ 27: ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలిజిబులిటీ టెస్ట్ (ఏపీ సెట్) 2024 నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని వైవీయూ ప్రొఫెసరు, ఏపీ సెట్ ప్రాంతీయ సమన్వయకర్త షావల్లిఖాన్ తెలిపారు. అసిస్టెంటు ప్రొఫెసర్, డిగ్రీ లెక్చరర్, పీహెచ్‌డీ పోస్టుల్లో ప్రవేశాలకు అర్హత నిర్ణయంచే ఏపీ సెట్‌ను ఈనెల 28న కడప నగరంలో 8 కేంద్రాల్లో నిర్వహిస్తున్నామన్నారు. ఈ పరీక్షలకు 2500మంది అభ్యర్థులు హాజరు కానున్నట్లు తెలిపారు. వైవీయూ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఫర్ మెన్, ఎస్కేఆర్‌అండ్ ఎస్కేఆర్ మహిళా డిగ్రీ కళాశాల, ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాల, నాగార్జున డిగ్రీ అండ్ పీజీ, వివేకానంద డిగ్రీ అండ్ పీజీ, శ్రీహరి డిగ్రీ అండ్ పీజీ, విద్యాసాధన డిగ్రీ కళాశాలలను కేంద్రాలుగా నిర్ణయించామన్నారు. ఉదయం 9.30 నుంచి 12.30 వరకు పరీక్ష ఉంటుందన్నారు. అభ్యర్థులు పరీక్ష ప్రారంభ సమయానికంటే గంట ముందే హాజరు కావాలన్నారు. నిర్ణీత సమయం కంటే నిమిషం ఆలస్యమైనా పరీక్ష కేంద్రంలోకి అనుమతిలేదన్నారు. అభ్యర్థులు హాల్‌టికెట్‌తో పాటు రెండు పాస్‌పోర్టు ఫొటోలు, ప్రభుత్వం జారీ చేసిన గుర్తింపు కార్డు వెంట తీసుకురావాలన్నారు.

అద్భుత క్షేత్రం గండి

● రాష్ట్ర దేవదాయ ధర్మాదాయశాఖ కమిషనర్



నూతన ఆలయ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కమిషనర్ శ్రీరాముసత్యనారాయణ

చక్రాయపేట, ఏప్రిల్ 27: జిల్లాలోనే గండి వీరాంజనేయస్వామి క్షేత్రం అద్భుత క్షేత్రమని రాష్ట్ర దేవదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ శ్రీరాము సత్యనారాయణ (ఐఏఎస్) పేర్కొన్నారు. ఆయనతో పాటు అడిషనల్ కమిషనర్ శ్రీరామచంద్రమోహన్, జాయింట్ కమిషనర్ చంద్రశేఖర ఆజాద్, డిప్యూటీ కమిషనర్ పట్టెం గురుప్రసాద్ శనివారం గండి క్షేత్రాన్ని దర్శించుకున్నారు. సహాయ కమిషనర్ అలవలపాటి ముకుందరెడ్డి వారిని ఆహ్వానించగా ప్రధాన అర్చకులు కేసరి, ఉప ప్రధాన అర్చకులు రాజారమేష్, వేద పండితులు రామ్మోహన్‌శర్మ, గోపాలస్వాములు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఘనంగా పూజలు నిర్వహించారు. ఆలయ చరిత్ర, పాపాఘ్ని పవిత్రత, మకరతోరణం, శ్రీరామ చంద్రుని చరిత్ర వివరించారు. అనంతరం రూ.14.50 కోట్లతో జరుగుతున్న నూతన ఆలయం నిర్మాణ పనులను పరిశీలించారు. ఒకవైపు పాపాఘ్ని, మరోవైపు తిరుమల పోలి ఉన్న కొండలు చూడచక్కగా ఉందన్నారు. మరిన్ని కాటేజీలు, వసతిగృహాలకు పెయింటింగ్‌లకు ముకుందరెడ్డి కోరగా ఆయన సమ్మతించారు. కార్యక్రమంలో ఈఈ గంగయ్య, స్థపతి పరమేశ్వరప్ప, కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్ భూములు కబ్జా

● రూ.కోట్ల విలువైన స్థలాలు అన్యాక్రాంతం
● వెలుస్తున్న అక్రమ కట్టడాలు
● నోటీసులకు పరిమితమవుతున్న వక్ఫ్ అధికారులు
● సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అక్రమ రిజిస్ట్రేషన్లు
● కట్టడాలకు అనుమతులిచ్చిన పంచాయతీ అధికారులు
● పట్టించుకోని ప్రజా ప్రతినిధులు



కొత్తపల్లె ఆటోనగర్‌లో కబ్జాకు గురైన వక్ఫ్ భూములు

ప్రొద్దుటూరు, ఏప్రిల్ 27: వైసీపీ ప్రభుత్వం వచ్చాక కాదేది కబ్జాకు అనర్హం అన్నట్లు.. ఐదేళ్ల కాలంలో ప్రభుత్వ భూములు, సాగునీటి కాలువలు, దేవుని మాన్యాలు, చర్చి భూములు, ఆఖరికి వక్ఫ్ భూములు సైతం కబ్జాకు గురవుతున్నాయి. ప్రొద్దుటూరులో రూ.కోట్ల విలువైన వక్ఫ్ భూములు గత ఐదేళ్ల కాలంలో అన్యాక్రాంతం అయ్యాయి. రికా ర్డుల ప్రకారం వక్ఫ్‌బోర్డుకు చెందిన స్థలాలుగా ఉన్నప్పటికీ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అక్రమంగా రిజిస్ట్రేషన్లు అవుతున్నాయి. దీన్నిబట్టి రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏ స్థాయిలో అవినీతికి పాల్పడి వక్ఫ్ భూములను అక్రమంగా రిజిస్టర్ చేస్తున్నారో తేట తెల్లమౌతుంది. పంచాయతీ అధికారులు కబ్జాదారులు ఇచ్చే నోట్లకు కక్కుర్తిపడి రికార్డులు పరిశీలించకుండా ఈ స్థలాల్లో అక్రమంగా ఇంటి నిర్మాణాలకు అనుమతులు సైతం ఇచ్చారు.

వక్ఫ్‌బోర్డు స్థలాల్లో అక్రమ కట్టడాలు

ప్రొద్దుటూరు మండలం కొత్తపల్లె పంచాయతీ మోడమీది పల్లె సర్వే నెంబరు 278/1లో 1.02 ఎకరాల వక్ఫ్ భూమి వుంది. మార్కెట్ విలువ ప్రకారం ఈ భూమి విలువ రూ.20 కోట్లు చేస్తుంది. గత ఐదేళ్ల కాలంలో ఈ భూముల్లో ఇప్పటికే 6 భవనాలు అక్రమంగా నిర్మించారు. వీటికి పంచాయతీ అధికారులు అన్ని రకాల అనుమతులు అక్రమంగా కట్టబెట్టారు. అంతేకాకుండా ఈ భూముల్లో క్రయ విక్రయాలు సైతం జరిపారు. ప్రొద్దుటూరు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేశారు. ఇప్పటికే దాదాపు ఈ ఎకరా భూమిలో చాలా మేరకు ఆక్రమణ పాలైంది. ఎవరైనా వక్ఫ్‌బోర్డు ఇన్‌స్పెక్టర్లు ఈ భూములకు సంబం ధించి నోటీసులు ఇచ్చారంటే.. వెంటనే ఆ ఇన్‌స్పెక్టర్ బదిలీపై వెళ్లిపోతున్నారు. ఇలా ఇక్క డ వక్ఫ్ భూములను ఆక్రమించి పైరవీలు చేయడం.. పెద్దఎత్తున డబ్బు వెదజల్లి అధికా రులను ఏళ్ల తరబడి చర్యలు తీసుకోకుండా నోటీసులకే పరిమితం చేస్తున్నారు.

ఆటోనగర్‌లో 73 సెంట్ల ఆక్రమణ

ప్రొద్దుటూరు మండలం కొత్తపల్లె గ్రామ పొలంలోని సర్వేనెంబరు 565లో దాదాపు 73 సెంట్ల స్థలం రోడ్డు పక్కనే వుంది. ఈ స్థలం విలువ మార్కెట్ వాల్యూ ప్రకారం సెంటు రూ.20లక్షలు పలుకుతోంది. ఈస్థలంలో ఇప్పటికే కొందరు పిల్లర్లు వేసి గోడలు నిర్మిం చారు. మరికొందరు ఈ భూముల్లో షెడ్ల నిర్మాణం చేపట్టారు. ఈ భూముల ఆక్రమణపై వక్ఫ్‌బోర్డు ఇన్‌స్పెక్టర్ వచ్చి పరిశీలించి రెవెన్యూ అధికారులకు గత ఏడాది నవంబరు 4న సర్వే చేయాలని కోరారు. కానీ నేటి వరకు ఆ భూముల ఆక్రమణకు సంబంధించి సర్వే జరగలేదు. దీంతో వక్ఫ్‌బోర్డు అధికారులు నోటీసులు కూడా జారీ చేయలేదు. దీంతో ఆ విలువైన స్థలాల్లో కూడా క్రయ విక్రయాలు జరుగుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. దీంతో ముస్లిం మైనార్టీల ఓట్ల కోసం తప్ప మత సంస్థలకు చెందిన ఆస్తులు కాపాడటంలో ప్రజా ప్రతినిధులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ముస్లిం సంఘాలు విమర్శిస్తున్నాయి.

అధికారులపై చర్యలు తీసుకోవాలి



కొత్తపల్లె పంచాయతీలో వక్ఫ్‌భూములలో అక్రమంగా ఇంటి నిర్మాణా లకు పర్మిషన్లు ఇచ్చి పన్నులు విధించారు. పంచాయతీ కార్యదర్శులపై అనేక సార్లు ఫిర్యాదులు చేసినా జిల్లా పంచాయతీ అధికారులు పట్టించు కోవడం లేదు. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో అక్రమంగా ఈ భూములు రిజిస్ట్రేషన్ అవుతున్నాయి. వక్ఫ్‌భూములకు చెందిన ఆధారాలతో ధ్రువ పత్రాలన్నీ వారికి ఇన్‌స్పెక్టర్లు సమర్పించినా అవినీతికి పాల్పడుతూ ఈ భూములలో అక్రమ రిజిస్ట్రేషన్లు సాగిస్తున్నారు. కబ్జాదారులు ఆ పత్రాలు చూపి దాడులకు సైతం తెగబడుతున్నారు.

- షరీఫ్, ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షుడు



పొలిటికల్..గుసగుస...

రాజంపేట, ఏప్రిల్ 27: ఎన్నికల తేదీ ముంచుకొస్తోంది. పోటీ చేసుకునే అభ్యర్థులందరూ క్షణం తీరిక లేకుండా ప్రచారం చేసుకుంటున్నారు. ప్రచారంతో పాటు నేతల సమీకరణాలు, ప్రత్యర్థుల ఎత్తుగడలను తిప్పికొట్టడం, ప్రధాన నాయకులను ప్రచారాలకు పంపడం ఇలా ఎన్నో పనులతో తీరిక లేకుండా తిరుగుతున్నారు. క్షణమొక యుగంగా ముందుకు సాగుతున్నారు. ఈ పరిస్థితుల్లో



ఏ రాజకీయ వ్యవహారం పదిమందిలో మాట్లాడినా అది పక్కవారికి తెలిసిపోతుంది. అది వారికి ఇబ్బంది అవుతుంది. ఏ రాజకీయ అంశమైనా చాలా రహస్యంగా మాట్లాడుకోవాల్సి ఉంటుంది. అందువల్ల సందు దొరికితే చాలు పోటీచేసే అభ్యర్థులతో సీక్రెట్‌గా ప్రధాన నాయ కులు మాట్లాడుకుంటున్నారు. ఎక్కడ కొంత సమయం దొరికినా.. అటూఇటూ ఎవ్వరూ లేని సమయంలో రహస్య సమాచారాన్ని చెవుల్లోకి ఎక్కిస్తున్నారు. ఇందులో భాగంగా ఎప్పుడూ నిబ్బరంగా, అదరక, బెదరక ముందుకు సాగుతూ ఉండే సుగవాసి బాలసుబ్రమణ్యంతో అనేక మంది నాయకులు ప్రధాన అంశాలను రహస్యంగా చెప్పడం కనిపించింది.

దోసెలు వేస్తూ.. ఓటర్లను అభ్యర్థిస్తూ...

కురబలకోట, ఏప్రిల్ 27: ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని అంగళ్లు బస్టాండ్ కూడలిలో టీడీపీ అభ్యర్థి జయచంద్రారెడ్డి దోసెలు వేస్తూ ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా టీడీపీకి ఓటు వేసి రాష్ట్రాభివృద్ధికి పాటుపడాలని పలు వురి ఓటర్లను కోరారు. ఆయన వెంట రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సతీష్ వేమన, పార్లమెంటరీ బీసీ సెల్ అధ్యక్షుడు సురేంద్రయాదవ్, నియోజకవర్గ పరిశీల కుడు మల్లికార్జున నాయుడు తదితరులు పాల్గొన్నారు.



దోసెలు వేస్తున్న జయచంద్రారెడ్డి

పార్టీలకు కొమ్ముకాస్తే.. ఉద్యోగం ఊడినట్లే

కడప(ఎర్రముక్కపల్లె), ఏప్రిల్ 27: ప్రభుత్వ ఉద్యోగులు ఏ పార్టీకి బహిరంగంగా మద్దతు తెలపకూడదు. అనుకూలంగా ప్రచారం చేయకూడదు. ఉద్యోగులకు వివిధ రాజకీయపార్టీల నాయకులపై అభిమానం ఉన్నా ఎన్నికల ప్రచారంలో ఇతర కార్యక్ర మాల్లో పాల్గొనకూడదు. ఉద్యోగులు ఎవరైనా ఎన్నికల కార్యక్రమాల్లో పాల్గొంటే వారిపై చర్యలు తీసుకునే విధంగా ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది.

ప్రభుత్వ, కాంట్రాక్టు ఉద్యోగులు రాజకీయ పార్టీలకు మద్దతు ఇవ్వకూడదు. ఉద్యోగులు ఎన్నికల్లో ఓటు వేయవచ్చు. ఎన్నికల్లో అభ్యర్థుల పక్షాన ప్రచారం చేస్తే భారీ మూల్యం చెల్లించక తప్పదు. ప్రభుత్వ ఉద్యోగులు ఎన్నికల ప్రచారం చేసినట్లు ఆధారాలతో రుజువైతే ఉద్యోగానికి ఎసరు వస్తుంది. ప్రభుత్వం నుంచి ఏ రకంగా అయినా నెలనెలా డబ్బులు పొందేవారు ఎన్నికల ప్రచారం చేయడానికి అనర్హులు. ఇటీవల సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా చాలా మంది వలంటీర్లు, ఆర్పీలను ప్రభుత్వం సస్పెండ్ చేసింది. ఎన్నికల ప్రచారంలో ఉద్యోగులు భాగస్వాములు కావడం వివాదానికి దారి తీస్తుంది. మోటరు బైకుల ర్యాలీలు, సాధారణ ర్యాలీలు, సభల్లో పాల్గొనకూడదు. ఒక పార్టీకి చెందిన వారు మరో పార్టీ వారి రోజువారి ప్రచారాలు ఇతర కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ఎప్పుడు ఏం చేస్తున్నారో ఏ సమయంలో ఏం చేస్తున్నారో రికార్డింగ్ చేస్తున్నారు. స్మార్ట్‌ఫోన్లలో చిత్రీకరించి సంబంధిత క్లిప్పింగ్‌లను నేరుగా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి పంపుతున్నారు. ఆధారాలు ఉంటే ఎన్నికల అధికారులు వెంటనే చర్యలు తీసుకుంటున్నారు. వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నేతలు కూడా జాగ్రత్తగా వ్యవహరించాల్సి ఉంది. పార్టీలకు సంబంధం లేకుండా సమావేశాలు నిర్వహించాలి. లేదంటే ఎన్నికల కోడ్ ఉల్లంఘన కిందకు వస్తుంది. ఆధారాలతో ఎవ రైనా జిల్లా ఉన్నతాధికారికి ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకునే అవకాశం ఉంది. ప్రస్తుతం దాదాపు ప్రతి ఒక్కరి చేతిలో స్మార్ట్‌ఫోను ఉంది. పాఠశాల విద్యార్థులనుంచి వృద్ధుల వరకు స్మార్ట్‌ఫోన్లను వినియోగిస్తున్నారు. పార్టీ నేతలు ప్రచారంలో పాల్గొంటే వారితో పాటు ఫొటోలు దిగడం, ర్యాలీలు, ప్రచార కార్యక్రమాల ఫొటోలను సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేయడం, ఫోన్లు చేయడం పరిపాటిగా మారింది. సోషల్ మీడియా ఆధారాలతో కూడా ఉద్యోగులపై అధికారులు వేటు వేసే అవకాశం ఉంది. అందుకే ఉద్యోగులు ప్రచారానికి దూరంగా ఉండాలి. ఉద్యోగులే కాకుండా ప్రభుత్వం నుంచి గౌరవ వేతనం పొందే వారంతా పార్టీల ప్రచారంలో పాల్గొనడం ఎన్నికల నియమావళి ఉల్లంఘన కిందకే వస్తుంది.

ఆ నలుగురిదే పెత్తనం..!

- ఐదేళ్లలో వారు చెప్పిందే వేదం
- పనులు, ఫలహారాలు వారికే...
- జీర్ణించుకోలేని నాయకులు, కార్యకర్తలు



రైల్వేకోడూరు, ఏప్రిల్ 27: ఏ పార్టీలోనైనా అందరినీ సమానంగా చూసుకునే బాధ్యత నాయకత్వానికి ఉంటుంది. కానీ ఈ నియోజకవర్గంలో మాత్రం ఆ నలుగురు చెప్పిందే వేదం. పనులు గాని, ఫలహారాలు గాని అప్పనంగా ఇచ్చేశారు. ఆ నలుగురిలో ఇద్దరు రైల్వేకోడూరు, మరొకరు చిట్వేలి, ఇంకొకరు ఓబులవారిపల్లె మండ లాల్లో ఉన్నారు. ఇది జీర్ణించుకోలేని నాయకులు, కార్యకర్తలు ఇతర పార్టీల్లో చేరుతున్నారు. పార్టీ నాయ కుడిని నమ్ముకుని పంచాయితీ, ఎంపీ టీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో సైతం కష్టపడి పనిచేసిన నాయకులను, కార్య కర్తలను మరిచిపోయి అధికార దాహంతో కళ్లు మూసుకు పోయి ఆ నలుగురు చెప్పిందే వేదంగా మారడంతో నాయకులు, కార్యకర్తలు ప్రాధాన్యత కల్పించే పార్టీలలో చేరుతున్నారు. నిద్రలేచింది మొదలు రాత్రి పడుకునే వరకు ఆ నలుగురు ఏం చెబితే అది చేసేశారు. దీంతో ఆ పార్టీలో విభేదాలు తారా స్థాయికి చేరుకున్నాయి. నిన్నా, మొన్నా వచ్చిన నాయకులను పక్కన పెట్టుకుని వారికి ప్రాధ్యానత కల్పించే పార్టీలో తాముండలేమని తెగేసి చెబుతున్నారు. చాలా మంది వెళ్లారు కూడా. పార్టీలో కీలకంగా, ఎన్నో సంవత్సరాల నుంచి పనిచేసి, జెండా పట్టుకుని, పార్టీనే నమ్ముకుని ఉన్న నాయకులు, కార్యకర్తలను విస్మరించారని ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు బాహాటంగా చెప్పుకుంటున్నారు. ఎవరికి లేనంత ప్రాధాన్యత పార్టీలో వారికి ఇవ్వడంతో అసమ్మతి సెగలు రగిలాయి. ఏ పని ఎవరికి ఇవ్వాలనేది కూడా ఆ నలుగురు చెప్పే స్థితికి చేరడం.. నాయకత్వం కూడా వారు చెప్పిందే పాటించడంతో చాలామంది కీలక నేతలను ఆ పార్టీ కోల్పోయింది. ఎక్కడ రోడ్డు వేయాలన్నా, పోలీస్‌స్టేషన్‌లో సిఫార్సు చేయాలన్నా, కార్యాయాల్లో ఏ పని చేయాలన్నా ఆ వీరి అత్యుత్సాహమే. దీన్ని నియోజకవర్గ ప్రతినిధి తూచా తప్పక పాటిస్తుంటారు. ఐదు మండలాల్లో కీలకమైన నేతలు ఉన్నా వారితో పని లేకుండా ఆ నలుగురిదే పెత్తనంగా ఉంటోంది. వీరు పుల్లంపేట, పెనగలూరు మండలాల్లో కూడా ప్రభావితం చేయడానికి చూశారు. అయినా అక్కడ కీలక నేతలు ఉండడంతో వారి ఆటలు సాగలేదని గుసగుసలు వినిపిస్తున్నాయి. రైల్వేకోడూరు, ఓబులవారిపల్లె, చిట్వేలి మండలాలకు పరిమితమై దోచుకున్నట్లు పార్టీ వర్గాలు చెప్పుకోవడం కొసమెరుపు. ఏదేమైనా అసమ్మతి నాయకుల వల్ల టీడీపీకి మేలు జరుగుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

రెడ్లు, బలిజల మధ్యే ఢీ

- ఆది నుంచి ఈ రెండు కులాల మధ్యే పోటీ
- నేడు సుగవాసి-ఆకేపాటిలు
- శాంతికాముక ప్రదేశం - కోదండరాముడు, అన్నమాచార్యులు నడయాడిన ప్రాంతం
- రాజంపేట అసెంబ్లీ ఎన్నికలపై సింహావలోకం





రాజంపేట, ఏప్రిల్ 27: రాజంపేట నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థుల విషయంలో ఆది నుంచి రెడ్లు, బలిజల మధ్యే పోటాపోటీ ఉంటోంది. అన్నమయ్య జిల్లాలో శాంతికాముక ప్రదేశంగా, అన్నమయ్య జన్మస్థలి తాళ్లపాక, ఆంధ్రాభద్రాద్రి ఒంటిమిట్ట కోదండరాముడు ఉన్న ప్రదేశంగా ఈ నియోజక వర్గం ఎంతో కీర్తిగడించింది. పార్లమెంటరీ కేంద్రంగా, సబ్ కలెక్టర్ కార్యాలయ కేంద్రంగా కూడా ఉంది. ప్రస్తుతం జరగనున్న ఎన్నికల్లో కూడా సుగవాసి-ఆకేపాటిలు ఎమ్మెల్యే అభ్యర్థు లుగా నిలబడ్డారంటే బలిజ, రెడ్ల మధ్య ఎంత పోటీ ఉందో అర్థం చేసుకోవచ్చు.

సార్వత్రిక ఎన్నికల వ్యవస్థ ఏర్పాటైన ప్పటి నేటి వరకు ఈ స్థానం బలిజలు, రెడ్ల సామా జిక వర్గాల మధ్యనే పోటీ జరుగుతోంది. ఈ నియో జకవర్గంలో అనాదిగా రెడ్లు, బలిజలు రాజకీయ ఆధిపత్య పోరులో ఉన్నారు. 1955 నుంచి 2024 ఎన్నికల వరకు ఇదే పరిస్థితి కానవ స్తోంది. ఒక సారి ఈ ఎన్నికల గురించి ఆలోచిస్తే మొత్తం 15 సార్లు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రెడ్లు, బలిజల మధ్యే పోటీ జరిగింది. ఈ సామాజిక వర్గాలకు సంబం ధించిన నేతలే ఎమ్మెల్యేలుగా గెలుపొందుతు న్నారు. ప్రస్తుత ఎన్నికల్లోనూ ఇదే పరిస్థితి ఎదురైంది. టీడీపీ తరఫున సుగవాసి బాల సుబ్రమణ్యం పోటీ చేస్తున్నారు. ఈయన రాజంపేట మాజీ ఎంపీ, రాయచోటి మాజీ ఎమ్మెల్యే అయిన సుగవాసి పాల కొండ్రాయుడు కుమారుడు. ఈయన బలిజ సామాజిక వర్గానికి చెందిన ప్రధాన నాయకుడు కూడా. ఎంటెక్ ఉన్నత విద్యను అభ్యసించి రెండు సార్లు జడ్పీ టీసీగా గెలుపొంది, జడ్పీ వైస్ చైర్మన్‌గా, కొద్ది రోజులు జడ్పీ చైర్మన్‌గా పనిచే శారు. ఒకసారి ఉప ఎన్నికల్లో రాయచోటి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమి చెందారు. ప్రస్తుతం అనూహ్యంగా ఆయనకు రాజంపేట ఎమ్మెల్యే టికెట్టు లభించ డంతో ఆయన ఈ స్థానం నుంచి పోటీ చేస్తున్నారు. ఇక వైసీపీ నుంచి సిట్టింగ్ జడ్పీ చైర్మన్ ఆకే పాటి అమర్ నాథరెడ్డి పోటీ చేస్తున్నారు. ఈయన గతంలో రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఈయన రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తితో పాటు సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి ఎంతో ప్రీతిపాత్రుడు. ఈ విధంగా రెడ్డి, బలిజ సామాజిక వర్గాలకు సంబంధిం చిన నేతలు తిరిగి పోటీ చేస్తుండ టంతో ఈ రెండు సామాజిక వర్గా లతో పాటు ఇతర వర్గాలకు ఈ ఎన్నికలు ప్రతిష్టాత్మ కంగా మారాయి.



సుగవాసి వైపే సుడిగాలి

ఈ ఎన్నికలను మనం ఒకసారి పరిశీ లిస్తే టీడీపీ అభ్యర్థి సుగవాసి సుబ్రమ ణ్యంకు గెలుపు అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నది రాజకీయ విశ్లేష కుల భావన. ఎందుకంటే అభ్యర్థికి క్రమశిక్షణతో పాటు ఉన్నత రాజకీయ ప్రమా ణాలు, సుదీర్ఘ రాజకీయ నేపథ్యం కలిగి ఉండటం ప్రధాన అంశం. అన్నింటికంటే ముందు రాజంపేట నియోజకవర్గం లోని సుండుపల్లి ఒకప్పటి రాయచోటి నియోజకవర్గ ప్రాంతం. ఈ మండలం వారికి పెట్టని కోట.. అదే విధంగా రాయచోటి అను కొని ఉన్న సుండుపల్లి మండలం వీరికి బాగా కలి సివచ్చే అంశం.. ఈ రెండు మండలాల్లో 60 వేల ఓట్లు ఉన్నాయి. అత్యధికం సుగవాసి వైపే మొగ్గు చూపే అంశం. రాజంపేట పట్టణంతో పాటు మండలం టీడీపీకి చాలా అనుకూలంగా ఉంది. ఇక నందలూరు మండలంలో అదే పరిస్థితి. సిద్దవటం, ఒంటిమిట్టలో కూడా టీడీపీ గాలి వీస్తోంది. ఇక సిట్టింగ్ ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి వర్గంలోని 80 శాతం మంది సుగవాసికి మద్దతు పలుకుతు న్నారు. ఇది బాగా కలిసివచ్చే అంశం.. వైసీపీ అభ్యర్థి అమర్‌నాథరెడ్డికి రెడ్డి సామాజిక వర్గంతో పాటు ప్రధానంగా క్రిస్టియన్‌లు, ముస్లింలు ఇతర కులాలు ఉన్నప్పటికీ అవి పెద్దగా కలిసి రావన్నది చర్చ జరుగుతోంది. ప్రధానంగా ఈ ఐదేళ్ల జగన్ పాలనలో రాజంపేటలో ఒక్క అభివృద్ధి పని జరగ లేదు. జిల్లా కేంద్రం కాకపోవడం, అన్నమయ్య ప్రాజెక్టు తెగిపోవడం, బాధితులకు న్యాయం చేయ కపోవడం, ఇంజనీరింగ్ కళాశాలను నిలుపుకోలేక పోవడం, పట్టణాన్ని అభివృద్ధి చేయకపోవడం ఇలా అన్ని రంగాల్లో అభివృద్ధి జరగకపోవడంతో వైసీపీపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. కావున టీడీ పీకి ఇవి అనుకూలించే అంశాలుగా చెప్పవచ్చు.

ఇక ఓట్ల గురించి ఆలోచిస్తే..

రాజంపేట నియోజకవర్గంలో నేటి లెక్కల ప్రకారం 2,37,112 మంది ఓటర్లు ఉన్నారు. వారిలో అత్యధి కులుగా సుమారు 30 వేల పైచిలుకు బలిజ లుండగా 23 వేల మంది రెడ్డి సామాజిక వర్గ నేత లు, 35వేల మంది ఎస్సీలున్నారు. చేనేతలు 8వేల మంది, ఇక బీసీలు 40వేల మంది ఉన్నారు. కమ్మ సామాజిక వర్గం 12 వేలు, క్షత్రియ సామాజిక వర్గం 12 వేలు పైచి లుకు ఉన్నారు. ఇక ముస్లింలు 10వేలు పైబడి ఉన్నారు. ఇక ఎస్టీ ఇతర సామా జిక వర్గాలన్నీ పది వేల పైబడి ఉన్నారు. ఈ నియోజకవర్గంలో ప్రధానంగా రెడ్డి, నాన్‌రెడ్డి ఫీలింగ్ ఎక్కువగా కనిపిస్తోంది. ప్రస్తుత ఎన్నికల్లో టీడీపీ తరఫున పోటీ చేస్తున్న సుగవాసికి ఎక్కువగా టీడీపీకి కంచుకోటలైన కమ్మలు, బలిజలు, ఎక్కువ శాతం క్షత్రియులు, బీసీలు, ముస్లింలు మొగ్గు చూపుతున్నారు. ఇక వైసీపీ తరఫున పోటీ చేస్తున్న ఆకేపాటి అమర్‌నా థరెడ్డికి ప్రధానంగా రెడ్డి సామాజిక వర్గంతో పాటు ముస్లింలు, క్రిస్టియన్లు, ఎస్సీలు మొగ్గు చూపుతు న్నారు. ఇక గత ఎన్నికలను సింహావలోకనం చేసు కుంటే 1955 నుంచి నేటి వరకు ఎక్కువ సార్లు బలిజ సామాజిక వర్గం నుంచి పోతురాజు పార్థసా రథి ఒక సారి ఎన్నికయ్యారు. ఆ తరువాత అదే సామాజిక వర్గానికి సంబంధించిన బండారు రత్న సభాపతి మూడు సార్లు, పసుపులేటి బ్రహ్మయ్య రెండు సార్లు, రెడ్డి సామాజిక వర్గానికి సంబం ధించి కొండూరు మారారెడ్డి ఒకసారి, ఆయన శ్రీమతి కొండూరు ప్రభావతమ్మ మూడు సార్లు, కసిరెడ్డి మదన్‌మోహన్‌రెడ్డి ఒక సారి, ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి రెండు సార్లు, మేడా మల్లికార్జున రెడ్డి రెండు సార్లు ఎన్నికయ్యారు. దీని వల్ల ఈ రెండు సామాజిక వర్గ నేతలే ఎన్నికవుతూ వస్తు న్నారు. ప్రస్తుత ఎన్నికల్లో ఎవరు గెలుస్తారన్న విష యంపై జోరుగా చర్చ జరుగుతోంది.




మోసం గురూ

మీ బిడ్డను అంటివి.. మోకాలొడ్డితివి

- అవ్వతాతల ఉసురు కొట్టదా.. జగన్
- సాయం మాటున పేదలకు ఏడుపు
- ఆరంచెల పరిశీలన పేరుతో లబ్ధిదారుల్లో కోత

సుండుపల్లె, ఏప్రిల్ 27: జగన్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో ప్రధానమైనది సామాజిక పింఛన్లు.. వీటిపై ఆధారపడి జీవించే వారు లక్షలాది మంది ఉన్నారు. ప్రతి నెలా ఒకటో తారీఖు కోసం ఎదురుచూసే వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు ఇలా ఎందరో ఉన్నారు. ఏ ఆధారము లేక, అయిన వాళ్ల అలనా పాలనకు నోచుకోక పింఛను పైసలతో పొట్ట నింపుకొని, మందులు కొనుగోలు చేసుకుని జీవిస్తున్నారు. అలాంటి వారిలో పలువురికి సాంకేతిక తప్పిదాలు. రాజకీయాల జోక్యంతో పింఛన్లు రద్దు కావడంతో వారి పరిస్థితి దయనీయంగా మారింది. కొత్త పింఛన్లు మంజూరు చేస్తున్నామని ఓ వైపు చెబుతూనే ఉన్న వారికి కోత పెట్టారు. తొలగించిన వాటి లెక్క దాచేసి కొత్త లెక్క ఎక్కడా తక్కువ కాకుండా చూపుతూ వైసీపీ ప్రభుత్వం గొప్పగా ప్రచారం చేసుకుంటోంది. అంతేగాకుండా సుండుపల్లె మండలంలో గత కొన్ని సంవత్సరాల నుంచి పింఛన్ వస్తున్న వారికి తీసేసి మళ్లీ కొత్తగా వైసీపీ ప్రభుత్వంలో ఇస్తున్నట్లుగా ప్రచారం చేసుకున్నారు. ఏళ్ల తరబడి పింఛను తీసుకుని బతుకుతున్న వారిని చేయని తప్పునకు బాధ్యులను చేస్తూ ఆకస్మికంగా జాబితా నుంచి తొలగించడంతో బాధితుల గోడు వర్ణనాతీతం. వైసీపీ ప్రభుత్వం ఆరంచెల పరిశీలన పేరుతో వందల మందిని పింఛన్లకు దూరం చేస్తోంది. విద్యుత్ వినియోగం నెలకు 300 యూనిట్లు దాటిన కుటుంబాల్లోని వారు, కుటుంబ సభ్యుల పేరుతో నాలుగు చక్రాల వాహనం ఉన్న వారు, వెయ్యి చదరపు అడుగుల ఇంటి స్థలం ఉన్న వారు, కుటుంబ సభ్యుల్లో ఆదాయపన్ను చెల్లించినా, ఐదెకరాలకు పైన పొలం ఉన్నా రూ.15 వేల జీతం తీసుకునేవారు ఉంటే పింఛను రద్దు చేశారు. సుండుపల్లె మండలంలో వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత పలు రకాల కారణాల వల్ల గత కొన్ని సంవత్సరాల నుంచి పింఛన్ తీసుకుంటున్న సుమారు 1200 మంది లబ్ధిదారులను తొలగించినట్లు సమాచారం. ప్రభుత్వం కొన్ని పింఛన్లు కొత్తవి మంజూరు చేసి అవి జగనన్న ప్రభుత్వంలో భారీ సంఖ్యలో పింఛన్లు అందిస్తున్నట్లు డప్పు కొట్టుకుంటున్నారు. మండల వ్యాప్తంగా 7909 మంది లబ్ధిదారులకు పింఛన్ పంపిణీ జరుగుతోంది. వీటిలో 90 శాతం గత ప్రభుత్వాల్లో లబ్ధిదారులుగా గుర్తించి నట్లు తెలుస్తోంది. ప్రతి నెల మండలానికి రూ.2,34, 34500 నగదును పంపిణీ చేస్తున్నారు. సుమారు 20 సంవత్సరాల నుంచి పింఛన్ తీసుకున్న వారిని సైతం ఈ ప్రభుత్వంలో తొలగించినట్లు తెలుస్తోంది. తమ కడుపు కొట్టకండి పింఛన్లు ఇప్పించండి మహాప్రభో అని లబ్ధిదారులు వాపోతున్నారు.



అల్లుడు వచ్చాడని.. కూలర్ వేశా అంతే..!

ముంబై నుంచి నా కూతురు, అల్లుడు ఇంటికి వచ్చారు. ఎండలు అధికంగా ఉన్నాయని ఇంట్లో కూలర్ వేశాను. కరెంటు బిల్లు అధికంగా వచ్చిందని పింఛన్ తీసేశారు. సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేసిన 8 నెలలకే పింఛన్ కోల్పోయాను. పింఛన్ మీద ఆధారపడి జీవనం సాగిస్తున్నాను. తొలగించినప్పటి నుంచి పొట్టకూటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నాను.

- షేక్.అబ్దుల్‌నబీ, అర్హుడు, సుండుపల్లె



బాబు ఇస్తే.. జగన్ తీసేశాడు

టీడీపీ ప్రభుత్వంలో నాకు పింఛన్ మంజూరైంది. సీఎంగా జగన్ వచ్చాక నా పింఛన్‌ను తీసేశాడు. నా లాగా ఎంతో మంది అర్హులను ఈ ప్రభుత్వం మోసం చేసింది. చంద్రబాబు పాలనలోనే గిరిజనులకు మేలు జరిగింది. చంద్రబాబు 50 సంవత్సరాలకే గిరిజనులకు పింఛన్ ఇచ్చాడు.

- అమ్మనాయక్, అర్హుడు, ఆరోగ్యపురం



ప్రభుత్వం రాగానే తీసేశారు

గత 15 ఏళ్ల నుంచి నాకు పింఛన్ వస్తోంది. వస్తున్న పింఛన్‌ను వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే తీసేశారు. 20 ఏళ్ల క్రితం నా భర్త చనిపోయాడు. అప్పటి నుంచి అష్టకష్టాలు పడుతుంటే ప్రభుత్వం నాకు పింఛన్ వచ్చే భాగ్యం కల్పించింది. ఈ మహానుభావుడు సీఎం అయ్యాడు. మా కడుపు కొట్టాడు.

- చింతం రామలక్ష్మమ్మ, అర్హురాలు, చెన్నంశెట్టిపల్లె

బ్యాండేజి డ్రామాలు ఆపవా జగన్..?



మదనపల్లెటౌన్, ఏప్రిల్ 27: ఎవరికైనా శస్త్రచికిత్స చేస్తే 12 రోజుల్లో గాయం మానుపుకుని కోలుకుం టారు. అలాంటిది నుదిటిపై గాయానికి మూడు కుట్లు వేసుకున్న జగన్ 14 రోజులవుతున్నా బ్యాండేజీతో ప్రచారం చేస్తూ డ్రామాలు ఆడుతున్నారని తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు నాదెళ్ల అరుణ్‌తేజ్ ధ్వజమెత్తారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో తెలుగు యువత ఆధ్వర్యంలో నుదిటికి బ్యాండేజి, కళ్లకు బ్యాండేజి కట్టుకుని వినూత్నంగా నిరసన తెలిపారు. అరుణ్‌తేజ మాట్లాడుతూ ఐదేళ్ల పాటు యువతకు ఉద్యోగాలు లేకుండా జగన్ ఫుట్‌బాల్ ఆడుకున్నారని, ఆ దెబ్బలకు రాష్ట్ర యువత గాయాలపాలైంద న్నారు. జాబ్ క్యాలెండర్లు విడుదల చేయని జగన్, రాష్ట్రానికి వస్తున్న పరిశ్రమ లను తరిమివేసి యువతకు ఉద్యోగాలు లేకుండా చేశారని ధ్వజమెత్తారు. మే 13వ తేది యువత తమ సత్తా చాటుతుందని, జగన్‌ను గద్దె దింపడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు ప్రణయ్, గగన్, జశ్వంత్, లలిత్, శివ తదితరులు పాల్గొన్నారు.



టీడీపీ కార్యాలయంలో నుదిటికి, కళ్లకు బ్యాండేజి కట్టుకుని నిరసన తెలుపుతున్న తెలుగు యువత నాయకులు

ఎన్నికల 'చిత్రం'



కడప నియోజకవర్గం టీడీపీ అభ్యర్థి రెడ్డెప్పగారి మాధవి విస్తృత ప్రచారం చేస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం ఓ దుకాణం వద్ద ఆమె దోశలు పోసి ఆకట్టుకున్నారు.

రోడ్లిలా.. వెళ్లేదెలా...?

- నిధుల్లేక... రోడ్లెయ్యలేక.. వంతెనలు కట్టలేక...
- ఇదేంది జగనన్నా



దువ్వూరు మండలంలోని పలు గ్రామాల రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా తయారయ్యాయి. బయనపల్లె రోడ్డు సహా రామాపురం, చల్లబసాయిపల్లె, బయనపల్లె రహదారులు కంకరలేచి గుంతలు ఏర్పడ్డాయి.



బ్రహ్మంగారిమఠం మండలం రేకలకుంట పంచాయితీ బాగాదిపల్లె, చీకటివారిపల్లె గ్రామాలకు వెళ్లే రోడ్డు ఇది. వర్షం వస్తే ద్విచక్రవాహనాలూ వెళ్లలేని దుస్థితి. రోజుకు వందలాది మంది ప్రయాణిస్తుంటారు.

మైదుకూరు, ఏప్రిల్ 27: గ్రామాలే దేశాభివృద్ధికి పట్టుకొమ్మలని మహాత్మాగాంధీ చెప్పిన మాటలను సీఎం జగన్ తన ఐదేళ్ల పాలనలో తుంగలో తొక్కారు. పంచాయితీలకు సరైన నిధులు కేటాయించక పోవడం, కేంద్ర ప్రభుత్వ నిధులను సైతం ఇతర పథకాలకు దారి మళ్లించుకుంటూ రహదారులు, కల్వర్టులను సైతం మరమ్మతులు చేయించలేక చేతులెత్తేసి జనాలను నట్టేట ముంచాడు. ఛిద్రమైన రోడ్లు, వర్షం వస్తే కల్వర్టులు పొంగిపొర్లుతూ వాహనరాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. రోడ్డైతే తారు రోడ్డుకు నోచుకోక రాళ్లురప్పలు తేలియాడుతూ ఇటు వాహనదారులు, పాదచారులకు కష్టాలు తప్పడం లేదు. జగన్ పాలనలో ప్రజలు నరకయాతన పడ్డారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

నియోజకవర్గంలోని మైదుకూరు, చాపాడు, దువ్వూరు, ఖాజీ పేట, బి మఠం మండలాల్లోని పలు గ్రామాల్లో ఇదే పరిస్థితి. మైదుకూరు నుంచి ఉత్సలవరానికి వెళ్లే రహదారిలో గోరే డు వంక బ్రిడ్జి. ఇది అతి పురాతనమైనది. వర్షాకాలం లోనూ, ఎర్రచెరువుకు నీళ్లు వచ్చినా బ్రిడ్జి మీదుగా నీళ్లు పారుతుంటాయి. ఈ బ్రిడ్జి మీదుగా వెంక టాపురం, గొల్లపల్లె, ఉత్సలవరం మీదుగా వ నిపెంట గ్రామాలకు రాకపోకలు సాగుతున్నాయి. బ్రిడ్జిపై నీరు ప్రవహి స్తే రాకపోకలకు ఇబ్బం దులు పడు తుంటారు. సర్వాయపల్లె మీదుగా బి. కొత్తపల్లె, లక్ష్మీనారాయణపురం తదితర గ్రామాల రహదారి కంకర లేచి గుంతలమయమైంది. శెట్టివారిపల్లె ఎస్సీ కాలనీ రోడ్డు చాలా అధ్వాన్నంగా తయారైంది. రహదారుల వెంట ముళ్ల కంపలు లేచి పాదాచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రహదారులు మరమత్తులు చేయాలని వామపక్ష నేతల ఆధ్వర్యంలో ఆందోళనలు సైతం చేసినా ఏమాత్రం పట్టించుకోలేదు.

- నిధులు లేక రహదారులు వేయలేని పరిస్థితి ఉంటే మైదుకూరు మండలం పప్పనపల్లెలో మాత్రం నిధులు మంజూరై సకాలంలో కాంట్రాక్టరుకు బిల్లులు రాక పోవడంతో కంకర పరిచి అలాగే వదిలేశారు. వనిపెంట నుంచి పప్పనపల్లెకు 2.1 కిలో మీటర్లకు రూ. 1.25 కోట్లు నిధులు మంజూరయ్యాయి. సకాలంలో బిల్లులు అందలేదని కాంట్రాక్టరు పనులు నిలిపేశారు. దీంతో ఇప్పటికీ కంకరపైనే రాకపోకలు సాగుతున్నాయి.
- ఖాజీపేట మండలం అప్ప నపల్లె రంగాపురం గ్రామాల మధ్య ఉన్న బ్రిడ్జి. ఓ మోస్తరు వర్షం కురిస్తే పైప్రాంతం నుంచి వచ్చే నీటితో బ్రిడ్జిపై భాగం నిండుకుంటోంది. రంగాపురం, డాంఖాన్‌పల్లె, మల్లాయపల్లె, అన్నలూరు గ్రామాలకు వెళ్లలేని పరిస్థితి. రంగాపురంలో జడ్పీహైస్కూల్, హాస్టల్ ఉండడంతో విద్యార్థులు ఇబ్బందులు పడాల్సివస్తోంది. బ్రిడ్జిపైకి నీరు పొంగినప్పుడు మైదుకూరు మీదుగా వెళ్లాలి.
- చాపాడు మండలం సోమాపురం పంచాయితీ మొర్రాయిపల్లె, నాగా యపల్లె, ఎస్సీ బీసీ కాలనీల్లో రహదారులు రాళ్లు లేచి చిద్రమయ్యాయి.



బ్రహ్మంగారిమఠం మండలం సోమిరెడ్డిపల్లె వద్ద కల్వర్టు లోతట్టులో ఉంది. వర్షాకాలంలో ఓ మోస్తరు వర్షం కురిస్తే ఈ రహదారిలో అటు ఇటు రాకపోకలు నిలిచిపోయి తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు.



ఖాజీపేట మండలం అప్పనపల్లె రంగాపురం గ్రామాల మధ్య ఉన్న బ్రిడ్జి. 30 ఏళ్ల కిందటిది కావడంతో కుంగి పోతోంది. ఓ మోస్తరు వర్షం కురిస్తే పైప్రాంతం నుంచి వచ్చే నీటితో బ్రిడ్జిపై భాగం నిండుకుంటోంది.

న్యాయానికి ధర్మానికి పట్టం కట్టండి : డాక్టర్ సునీతారెడ్డి

సింహాద్రిపురం, ఏప్రిల్ 27: ఈ ఎన్నికల్లో మీ పవిత్రమైన ఓటుతో న్యాయానికి, ధర్మానికి పట్టం కట్టాలని వైఎస్ వివేకానందరెడ్డి కుమార్తె డాక్టర్ సునీతారెడ్డి ప్రజలను అభ్యర్థించారు. శనివారం బలపనూరు, అంకాళమ్మగూడూరు, అగ్రహారం, హిమకుంట్ల, బి.చెర్లోపల్లి, గురిజాల గ్రామాల్లో బస్సు యాత్ర ద్వారా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కడప కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి షర్మిలకు, పులివెందుల కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మూలంరెడ్డి ధ్రువకుమార్‌రెడ్డిలకు ఓట్లు వేసి గెలిపించాలని సునీతారెడ్డి ప్రజలను అభ్యర్థించారు.

మీకు నిత్యం అందుబాటులో వుండే మా నాన్న వివేకానందరెడ్డి హత్య కావింపబడి మనకు దూరం కావడం చాలా బాధాకరమన్నారు. మా నాన్న ఆత్మ కు శాంతి చేకూరేందుకు షర్మిలను ఎంపీగా గెలిపించుకునేందుకు మీ అందరి సహాయ, సహకారాలు నాకు కావాలని ప్రజలను సనీతారెడ్డి కోరారు. ఈ బస్సు యాత్రలో నర్రెడ్డి తులసిరెడ్డి, కాంగ్రెస్ పులివెందుల ఎమ్మెల్యే అభ్యర్థి ధ్రువకుమార్‌రెడ్డి, నర్రెడ్డి శివప్రకాష్‌రెడ్డిలు తదితరులు పాల్గొన్నారు.



బలపనూరు ప్రచారంలో మాట్లాడుతున్న డాక్టర్ సునీతారెడ్డి

రేపు ఇంటర్వ్యూలు

నందలూరు, ఏప్రిల్27: డాక్టర్ అంబేడ్కర్ గురుకులం ప్రవేశ పరీక్ష రాసిన విద్యార్థులకు 29వ తేదీ సోమవారం కడప చిన్నచౌక్‌లోని డాక్టర్ బీఆర్‌అంబేడ్కర్ గురుకులంలో కౌన్సెలింగ్ ఉంటుందని ఆడపూరు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ హైమావతి తెలియజేశారు. ఆమె మాట్లాడుతూ పరీక్ష రాసిన బాలికలు ర్యాంకు కార్డు, ఆధార్, హాల్ టికెట్టు తీసుకుని ఉదయం 9 గంటలకు చిన్నచౌకు గురుకుల పాఠశాలకు చేరుకోవాలని ఆమె కోరారు.

మారెమ్మ ఆలయంలో చోరీ

సుండుపల్లె, ఏప్రిల్ 27: సుండుపల్లె మండలం మాచిరెడ్డిగారిపల్లె పంచాయతీ మిట్టబిడికి సమీప మారెమ్మ, కాళికాదేవి ఆలయంలో దొంగలు హుండీ పగలగొట్టి నగదును అపహరించినట్లు గ్రామస్తులు శనివారం తెలిపారు. హుండీలో సుమారు రూ.4 వేల నుంచి రూ.5 వేలు నగదు ఉంటుందని తెలియజేశారు. తాళాలు పగలగొట్టి హుండీని సమీప మామిడి తోటలోకి తీసుకెళ్లి పగలగొట్టినట్లు వివరించారు.

కమ్మపల్లిలో సీతారాముల కల్యాణం



కల్యాణంలో పాల్గొన్న గ్రామ ప్రజలు

ఓబులవారిపల్లె, ఏప్రిల్ 27: చిన్నఓరంపాడు కమ్మపల్లి గ్రామ ప్రజల ఆధ్వర్యంలో శనివారం సీతారాముల కల్యాణం ఘనంగా నిర్వహించారు. శ్రీ రామనవమి సందర్భంగా గ్రామంలోని రామాలయంలో వేద పండితుల ఆధ్వర్యంలో కల్యాణం చేశారు. ఊరేగింపు కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువత పాల్గొన్నారు.

యల్లమ్మ ఆలయంలో చండీ హోమం



సుండుపల్లె, ఏప్రిల్ 27: చెన్నంశెట్టిపల్లె వద్ద నిర్మిస్తున్న యల్లమ్మ ఆలయంలో శనివారం ఉదయం గణపతి, నవగ్రహ పూజలు చేశారు. గ్రామంలో అమ్మవారి విగ్రహాన్ని ఊరేగించారు. ఆదివారం ఉదయం కొత్తపేట బండెన్న స్వామి ఆలయ పీఠాధిపతి పగడాల లక్ష్మీపతి స్వామి ఆధ్వర్యంలో విగ్రహ, ధ్వజ ప్రతిష్ఠ, కుంభా భిషేకం నిర్వహించనున్నట్లు తెలిపారు. టీడీపీ నేతలు వెంకట్రమణ, రామాంజులు, తోట రవీంద్ర, నగేశ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

శ్రీవారికి ప్రత్యేక పూజలు

గాలివీడు, ఏప్రిల్27: స్థానిక బ్రాహ్మణవీధి వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం పూజలు, అభిషేకాలు చేశారు. పెద్ద ఎత్తున భక్తులు దర్శించుకున్నారు. అనంతరం కమిటీ సభ్యులు మాట్లాడుతూ 29నుంచి మండల పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఆలయ అభివృద్ధికి విరాళం

సుండుపల్లె, ఏప్రిల్27: మేస్త్రీ గొర్రిండ్ల నరసింహు లు ఆయన కుమా రుడు వ్యాయామ ఉపాధ్యాయుడు నాగార్జున శనివారం ఆలయానికి రూ.50 వేలు విరాళం అందజేసినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ సందర్భంగా దాతలను సన్మానించారు. టీడీపీ నేతలు చెన్నంశెట్టి వెంక ట్రమణ, రామాంజులు, నగేశ్, తోట రవీంద్ర, జగిలి వెంకట్రమణ, సిద్దు, భాస్కర్, జనసేన మండల అధ్యక్షుడు ఓబులేసు పాల్గొన్నారు.

అవకాశం ఇవ్వండి... అభివృద్ధి చూపిస్తాం

టీడీపీ నుంచి భారీగా చేరికలు ● పుత్తా కుటుంబీకుల విస్తృత ప్రచారం

ఒక్క అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తామని టీడీపీ అభ్యర్థి పుత్తా చైతన్య రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. నియోజకవర్గంలో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి కుటుంబీకులు విస్తృత ప్రచారం చేపట్టారు. ఇందులో భాగంగా మండలంలో 100కుటుంబాలు వైసీపీ నుంచి టీడీపీలో చేరాయి. వివరాల్లోకెళితే..

వీరపునాయునిపల్లె, ఏప్రిల్ 27: సార్వత్రిక ఎన్నికల్లో కమలాపురం టీడీపీ అభ్యర్థిగా పోటీచేస్తున్నపుత్తా చైతన్యకుమార్‌రెడ్డి శనివారం సాయంత్రం మండల టీడీపీ కన్వీనర్ విజయభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో నర్రావుల చంద్రశేఖర్‌రెడ్డి, గుర్రప్పయాదవ్, ఆంజనేయులు, అధ్యక్షతన బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ చేపట్టారు. నేలతిమ్మాయపల్లె, మరిపల్లె, గోనుమాకులపల్లె, ఓబుల్‌రెడ్డి పల్లెల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించి ఓటర్లను అభ్యర్థించి సైకిల్ గుర్తుకే మీ ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఆయా గ్రామాల్లో పుత్తాచైతన్యకుమార్‌రెడ్డికి నేతలు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో గోపాల్ యాదవ్, శివ, ఓబులేస్, అలిదెన సర్పంచు, పాయసంపల్లె మాజీ సర్పంచు వెంకటరమణారెడ్డి, పాయసంపల్లె శ్రీనివాసులురెడ్డి, అరుణ్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ నుంచి టీడీపీలో చేరిక

గోనుమాకులపల్లె 50 కుటుంబాలు, నేలతిమ్మాయపల్లెలో 30, ఓబుళరెడ్డిపల్లెలో 20 కుటుంబాలు వైసీపీ నుంచి టీడీపీలో చేరాయి. టీడీపీ అభ్యర్థి పుత్తా చైతన్యరెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

టీడీపీ పథకాలపై ప్రచారం

సీకేదిన్నె, ఏప్రిల్ 27: టీడీపీ ద్వారానే అభివృద్ధి సాధ్యపడుతుందని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి అల్లుడు యశ్వంత్‌రెడ్డి ప్రజలకు వివరించారు. బాబు షూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీలో భాగంగా కార్పొరేషన్‌లో విలీనమైన 18వ డివిజన్‌లోని జేవీనగర్, ఎస్ఆర్.నగర్, సాయిప్రతాప్ నగర్‌లలో శనివారం ఇంటింటికీ తిరిగి టీడీపీ పథకాలను వివరించారు. సూపర్-6 పథకాల ద్వారా ప్రతి ఇంటికీ మేలు చేకూర్చే విధంగా రూపొందించారన్నారు. అభివృద్ధి సంక్షేమం కోసం టీడీపీని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. రాష్ట్ర ప్రజలకు మేలు జరగాలంటే టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడుకే సాధ్యమన్నారు. టీడీపీ అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారన్నారు. రాష్ట్ర విభజన సమయంలో చంద్రబాబుపై నమ్మకంతో టీడీపీకి అధికారం కట్టబెట్టారని, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న రాష్ట్రాన్ని సైతం ముందుకు నడిపించి పోలవరం, అమరావతి రాజధాని నిర్మాణ పనులను శరవేగంగా కొనసాగించిన ఘనుడు చంద్రబాబు నాయుడన్నారు. జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా వచ్చిన తర్వాత అమరావతిని అంధకారంలోకి నెట్టేసి పోలవరాన్ని పూర్తి చేయడంలో నిర్లక్ష్యం వహించారన్నారు. ఇటువంటి విపత్కర పరిస్థితుల్లో చంద్రబాబు సారధ్యం రాష్ట్రానికి ఎంతో అవసరమన్నారు.



వైసీపీ నుంచి టీడీపీలో చేరిన వారితో పుత్తా చైతన్య



పుత్తా సరళమ్మకు హారతి ఇస్తున్న అభిమానులు

మహిళల కోసం పథకాలు

మహిళలకోసం టీడీపీ ప్రత్యేక పథకాలను అందించి పెద్దపీట వేస్తోందని పుత్తా నరసింహారెడ్డి కుమార్తె దివ్య తెలిపారు. ప్రచారంలో భాగంగా ప్రజల్లోకి దూసుకుపోతూ టీడీపీ పథకాలను మహిళలకు వివరించారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలందరికీ ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పిస్తారన్నారు. రైతులకు పెట్టుబడి నిధి కింద ఏడాదికి రూ.20 వేలు అందిస్తామన్నారు. మహిళలు, రైతులు, నిరుద్యోగులకు నెలకు రూ.3 వేలు నిరుద్యోగ భృతి అందిస్తామని, అన్ని వర్గాల ప్రజలకు మేలు జరగాలంటే అది టీడీపీతోనే సాధ్యమన్నారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి పుత్తా చైతన్యరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి అభివృద్ధికి బాటలు వేయాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు కృష్ణారెడ్డి, మోహన్‌బాబు, క్రిష్ణకిశోర్‌రెడ్డి, ఏటూరు రామచంద్రారెడ్డి, ఓబుళరెడ్డి, రవి, మహేష్, బాష, సుబ్బిరెడ్డి, కేశవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ముస్లింల ద్రోహి వైసీపీ

చెన్నూరు, ఏప్రిల్ 27: అధికారంలోకి రాగానే రాష్ట్ర ముస్లింల కోసం ఇస్లామిక్ బ్యాంకు ఏర్పాటు చేస్తామని ప్రకటించి మాట తప్పిన సీఎం జగన్ ముస్లిం ద్రోహి అని చివరికి ముస్లింలకు ఉన్న 4 శాతం రిజర్వేషన్ కూడా ఎత్తివేయాలని కోర్టుకు వెళ్లిన అత్యంత నీచమైన పార్టీ వైసీపీ అని జిల్లా మైనార్టీ నేత షబ్బీర్‌హుసేన్, మాజీ కోఆప్షన్‌మెంబరు గౌస్‌పీర్ అన్నారు. చెన్నూరు మైనార్టీ కాలనీలో శనివారం ఇంటింటికీ ప్రచారం చేస్తూ ముస్లింలకు రాష్ట పాలకులు ఎలాంటి ద్రోహం చేశారో వివరించారు. ముఖ్యంగా రంజాన్‌తోఫా ఎత్తివేయడం, వక్ఫ్‌బోర్డు భూములు కబ్జా చేయడం, సబ్సిడీ లోన్లు తీసివేసిన పార్టీ వైసీపీ అన్నారు. కబర్‌స్తాన్‌ల అభివృద్ధి కోసం ఇచ్చే పదిలక్షల గ్రాంటు రద్దు చేశారని హత్యలు, దాడులు ముస్లింలపై జరుగుతున్నా ఖండించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తరోడ్డు రాజులకాలనీ, లక్షిమనగర్, సరస్వతినగర్‌లలో మండల కన్వీనరు విజయభాస్కర్‌రెడ్డి ఇంటింటికీ తిరిగి చంద్రబాబు మేనిఫెస్టోప్రతి చిన్నకుటుంబానికి ఎంతో లబ్ధిచేకూరేలా ఉందన్నారు. జరగనున్నఎన్నికల్లో టీడీపీ సూపర్‌సిక్స్ పథకాలు, పింఛన్లు తదితర పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శివారెడ్డి, జిల్లా బలిజ సంఘం నేతలు ఆకుల ప్రసాద్‌బాబు, పట్టణ అధ్యక్షుడు చలపతి, మాజీ సర్పంచ్ ప్రతాప్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షులు రామక్రిష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి పవన్, కుమార్‌రెడ్డి, అధికార ప్రతినిధి లక్ష్మీనారాయణ, కార్యదర్శి అతికారి విశ్వం, తెలుగుయువత అధ్యక్షుడు ససుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తల్లితో కలిసి...

కమలాపురం రూరల్, ఏప్రిల్ 27: చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్‌సిక్స్ పథకాలతో రాష్ట్ర ప్రజలందరికీ ఎంతో మేలు జరుగుతుందని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పుత్తా క్రిష్ణచైతన్యరెడ్డి తల్లి పుత్తా సరళమ్మ తెలిపారు. నగర పంచాయితీ పరిధిలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీలో ఆమె కుమారుడితో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. ప్రతి ఇంటికీ వెళ్లి చంద్రబాబు ప్రకటించిన సూపర్‌సిక్స్ పథకాల గురించి వివరిస్తూ రాబోయే ఎన్నికల్లో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి క్రిష్ణచైతన్యరెడ్డిని, ఎంపీ అభ్యర్థిగా చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు పుత్తా వెంకటసుబ్బమ్మ, గొంగల్‌రెడ్డి స్వప్న, మేరీ, భాగ్యలక్ష్మీ, మోదిన్‌బి, ఖాదర్‌బాషా పాల్గొన్నారు.





18వ డివిజన్‌లో టీడీపీ పథకాలను వివరిస్తున్న పుత్తా కుమార్తె దివ్య - చెన్నూరు సరస్వతీనగర్‌లో టీడీపీ నేతల ప్రచారం

జగన్..ఎంత మోసం..ఏమిటీ దౌర్భాగ్యం

- ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాల సబ్‌ప్లాన్ నిధులు దారి మళ్లింపు
- నవరత్నాలు.. పేదల ఖాతాకే నేరుగా పథకాలు అని మోసం
- రూ.లక్ష కోట్లు దారి మళ్లించిన వైనం
- ప్రతి ఒక్కరి నెత్తినా అప్పుల కుప్ప.. ఆర్థిక సమస్యలు.. ఆందోళనకర జీవనం
- ఏ ఇంటికెళ్లినా ఆనందం మృగ్యం
- టీడీపీ కడప ఎమ్మెల్యే అభ్యర్థి మాధవీరెడ్డి, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి

కడప (ఎర్రముక్కపల్లె), ఏప్రిల్ 27: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 2019 ఎన్నికల సమయంలో మాయ మాటలు చెప్పి పేదలను నట్టేట ముంచాడని టీడీపీ కడప ఎమ్మెల్యే అభ్యర్థి మాధవీరెడ్డి, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాల సబ్‌ప్లాన్ నిధులు రూ.లక్ష కోట్లు వైసీపీ ప్రభుత్వం దారి మళ్లించిందని టీడీపీ కడప ఎమ్మెల్యే అభ్యర్థి ఆర్.మాధవీరెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఆర్.శ్రీనివాసరెడ్డి తెలిపారు. శనివారం కడప నగరం 25వ డివిజను కొట్టాల హరిజనవాడలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి టీడీపీ కరపత్రాలు అందించారు. అలాగే టీడీపీ అధికారంలోకి వచ్చాక చేపట్టబోయే సంక్షేమం, అభివృద్ధి గురించి ప్రజలకు వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత ఐదేళ్లుగా జగన్‌రెడ్డి ప్రభుత్వం రూ.లక్ష కోట్లకు పైగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సబ్‌ప్లాన్ నిధులు ఖర్చు చేయకుండా వాటిని నవరత్నాల్లో కలిపి చూపడం అన్యాయమన్నారు. ఇది కేవలం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు ద్రోహం చేయడమేనన్నారు. అమ్మఒడితో సహా జగన్‌రెడ్డి సంక్షేమ పథకాలు ఏవీ కొత్తవి కాదన్నారు. పేర్లు మార్చి పాత పథకాలనే ప్రవేశపెట్టారన్నారు. ఇలానవరత్నాలను నవ మోసాలుగా మార్చేశాడని ఆరోపించారు. అన్న క్యాంటిన్లను రద్దు చేసి పేదలకు తీవ్ర అన్యాయం చేశారన్నారు. రైతు భరోసాలో రాష్ట్ర వాటా 7500 మాత్రమే కానీ కేంద్రం 6వేలు ఇస్తుందన్నారు. అయతే 13500 తానే ఇస్తున్నట్లు జగన్‌రెడ్డి అబద్దాలు చెబుతున్నాడన్నారు. డీబీటీకి జగన్ ఇస్తున్న నిధుల్లో సగానికి పైగా కేంద్రం ఇస్తునవే. అంటే జగన్రెడ్డి బటన్ నొక్కి ఇచ్చానంటున్న 2.70లక్షల కోట్లలో రాష్ట్రం నిధులు సుమారు రూ.1.35 లక్షల కోట్లు మాత్రమేనని చెప్పారు. జగన్‌రెడ్డి గ్యాంగ్ లూటీ చేసి పేదల కడుపు కొట్టిన పేదల ద్రోహి జగన్ అని ఆరోపించారు. పేదల మనిషి అని చెప్పుకోవడం మోసపూరితమని స్పష్టం చేశారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దుర్గాప్రసాద్, బండి బాబు, తౌసిఫ్, షబ్బీర్, బీజేపీ నాయకులు, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న టీడీపీ కడప ఎమ్మెల్యే అభ్యర్థి మాధవీరెడ్డి తదితరులు



23, 30 డివిజన్లలో...

కడప నగరం 23, 30 డివిజన్లలో శనివారం టీడీపీ ఎన్నికల ప్రచారం నిరహించారు. కార్యక్రమానికి టీడీపీ కడప ఎమ్మెల్యే అభ్యర్థి మాధవీరెడ్డి, ఎంపీ అభ్యర్థి భూపేష్‌కుమార్‌రెడ్డి, టీడీపీ జిల్లా అధ్యక్షుడు ఆర్.శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో దళితులను ఇబ్బంది పెట్టారని ఆరోపించారు. టీడీపీ నాయకులు బాలశ్రీను, సుబ్బయ్య, రవి, గౌస్, బి.చంద్ర, దండు అనిల్, రవితేజ, జిలానీతో పాటు అధిక సంఖ్యలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీ మేనిఫెస్టో అభూతకల్పన

కడప (ఎర్రముక్కపల్లె), ఏప్రిల్ 27 :సీఎం జగన్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో అభూతకల్పన అని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి మాధవీరెడ్డి పేర్కొన్నారు. ఈ మేనిఫెస్టోను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. శనివారం కడప నగరం ద్వారకనగర్‌లోని ఆయన నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ టీడీపీ మేనిఫెస్టో ముందు వైసీపీ మేనిఫెస్టో దిగదిడుపు అన్నారు. వైసీపీ ప్రభుత్వానికి చరమగీతం పాడే రోజులు దగ్గరపడ్డాయన్నారు, ఈ సమావేశంలో టీడీపీ నాయకులు గోవర్ధన్‌రెడ్డి, అలంఖాన్‌పల్లె మన్మోహన్‌రెడ్డి, చెన్నంపల్లె మురళి పాల్గొన్నారు.

టీడీపీ వచ్చిన వెంటనే రూ.4వేలు పింఛను

టీడీ పీ అధికారం చేపట్టిన వెంటనే జూలై 1 నుంచి రూ.4వేలు పింఛను అందిస్తామని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు జిల్లా అధ్యక్షులు ఆర్.శ్రీనివాసరెడ్డి తెలిపారు. శనివారం కడప నగరం 31వ డివిజనులో బహదుర్‌ఖాన్ మసీదు సమీపంలో మైనార్టీలు పెద్దఎత్తున టీడీపీలో చేరారు. వారికి టీడీపీ కండువా వేసి పార్టీలో ఆహ్వానించారు. ఈకరాక్రమంలో టీడీపీ నాయకులు నాయబ్, అప్సర్, జిలానీ, ఫరూక్, జియావుద్దీన్, సుబ్బరాయుడు, ఫైజల్, జమీల్, సమీర్, ఇస్మాయిల్ పాల్గొన్నారు.



టీడీపీలో చేరిన వారితో టీడీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి

బలిజల సంక్షేమానికి కట్టుబడి ఉంటాం: శ్రీనివాసరెడ్డి

కడప (ఎర్రముక్కపల్లె), ఏప్రిల్ 27 : టీడీపీ అనాదిగా కాపు, బలిజలకు అండగా ఉంటోందని, అటు బలిజలు కూడా పార్టీకి అన్ని విధాలుగా సహకరిస్తున్నారని, బలిజల సంక్షేమానికి తాము కట్టుబడి ఉంటామని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, జిల్లా అధ్యక్షుడు ఆర్.శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. శనివారం కడప నగరం హరిటవర్స్‌లో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి హరిప్రసాద్ అధ్యక్షతన బలిజల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ బలిజల రాజకీయ ప్రాధాన్యతకు పూర్తిస్థాయిలో సహకరిస్తామన్నారు. కాగా బలిజల కోసం కడపలో కాపు బవన్‌ను పాత రిమ్స్ ఆవరణంలో నిర్మిస్తామన్నారు. హరిప్రసాద్ మాట్లాడుతూ ఈ నెల 25న రాజంపేటకు వచ్చిన టీడీపీ అధినేత చంద్రబాబును కలిసి ఇవ్వాల్సిన రిజర్వేషన్, రాజకీయ ప్రాధాన్యత గురించి వివరించామన్నారు. చంద్రబాబు స్పందిస్తూ అధికారంలోకి రాగానే పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిమాధవీరెడ్డి విజయం కోసం నియోజకవర్గంలో ఇంటింటా ప్రచారం నిర్వహించాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. బలిజ నేతలు బి.శ్రీనివాసులు, గోపిశెట్టి నాగరాజు, బండి బాబు, మునెయ్య, తుంగా రమణయ్య, సత్యనారాయణ, చలపతి, చెన్నంశెట్టి మురళి, కొమ్మినేని వెంకటసుబ్బయ్య, వేణుగోపాల్, గౌతం, బాలక్రిష్ణ, దండు శివ, మురికినాటి సునీత పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టీడీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

కడప (క్రైం), ఏప్రిల్ 27 : కడప నగరంలోని తాలుకా పోలీసుస్టేషన్ పరిధిలో కడప - రాయచోటి రహదారిలో ఊటుకూరు సమీపంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. రాయచోటి వైపు నుంచి కడప వైపు వస్తున్న ఓ టిప్పరు రోడ్డులో ఎలాంటి జాగ్రత్తలను తీసుకోకుండా నిలిపివేశారు.నగరంలోని అక్కాయపల్లెకు చెందిన శివనాగరాజు, అశోక్‌కుమార్ అనే ఇరువురు స్కూటీపై వస్తూ అదుపు తప్పి టిప్పర్ కిందకు వెళ్లారు. దీంతో తీవ్ర గాయపడగా వారిని స్థానికులు రిమ్స్‌కు తరలించారు. అనంతరం ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. కడప తాలుకా సీఐ తిమ్మయ్య ఆధ్వర్యంలో ఎఎస్‌ఐ వెంకటేశ్, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం

వల్లూరు, ఏప్రిల్ 27 :మండల పరిధిలోని దిగువపల్లె గ్రామంలో అక్రమంగా మద్యం అమ్ముతున్నట్లు తెలియడంతో ఎస్‌ఐ కత్తివెంకటరమణ తన సిబ్బందితో దాడులు చేసి మద్యం బాటళ్లతో పాటు వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. ఆయన సమాచారం ప్రకారం అక్రమంగా మద్యం అమ్ముతున్నట్లు తెలియడంతో దాడులు చేసి 18 మద్యం బాటళ్లను సీజ్ చేసి వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఎస్‌ఐ మాట్లాడుతూ ఎవరైనా అక్రమంగా మద్యం అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కానిస్టేబుల్ సస్పెన్షన్

సింహాద్రిపురం, ఏప్రిల్ 27: సింహాద్రిపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని పాతపల్లి క్రాస్ చెక్ పోస్ట్ విధుల్లో నిర్లక్ష్యం వహించిన కానిస్టేబుల్ కె.శివప్రసాద్(పి.సి.2825)ను సస్పెండ్ చేస్తూ ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. కానిస్టేబుల్ మద్యం సేవించి విధులకు హాజరైనట్లు ప్రాథమిక విచారణలో వెల్లడి కావడంతో ఎస్పీ సస్పెన్షన్ వేటు వేశారు.

'ప్రైవేటు ఉపాధ్యాయుల సమస్యలను పార్టీ మేనిఫెస్టోల్లో చేర్చాలి'

కడప (సెవెన్‌రోడ్స్), ఏప్రిల్ 27:రాష్ట్రంలో ఎన్నికల వాతావరణంలో రాజకీ య పార్టీలు తమ వైఖరిపై మేనిఫెస్టోలు వదులుతున్నాయని, అయితే నిరుద్యోగ ప్రైవేటు టీచర్ల సమస్యలపై తమ మేనిఫెస్టోల్లో చేర్చి భరోసా కల్పించాలని డీవైఎఫ్‌ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ముడియం చిన్ని, వీరణాల శివకుమార్ తెలిపారు. శనివారం జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏ ర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో, జిల్లాలో వేలాది, లక్షలాది మంది నిరుద్యోగులు ప్రైవేటు టీచర్ల, ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్నారని అన్నారు. వీరికి ప్రభుత్వం డీఎస్సీ పేరుతో ఐదు సంవత్సరాలుగా ఊరిస్తూ వ స్తూ ఉసూరుమనిపిస్తుందన్నారు. ఇప్పటికైనా రాజకీయ పార్టీలు ప్రైవేటు టీచర్ల సమస్యలు గుర్తించి తమ మేనిఫెస్టోల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నగర అధ్యక్షులు షేక్ షాకీర్ తదితరులు పాల్గొన్నారు.

బీటెక్ రవి సమక్షంలో టీడీపీలో చేరిక

వేముల, ఏప్రిల్ 27: వేముల మండలంలోని పెద్దజూటూరు గ్రామానికి చెందిన పలు కుటుంబాలు శనివారం టీడీపీలో చేరాయి. పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీటెక్ రవి సమక్షంలో పెద్దజూటూరు గ్రామానికి చెందిన ఎర్రగుడి గంగిరెడ్డి, ఎర్రగుడి కొండారెడ్డితో సహా పలు కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరాయి. బీటెక్ రవి మాట్లాడుతూ వచ్చేది టీడీపీ ప్రభుత్వమేనని పేర్కొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవడం మనందరి బాధ్యత

- అవగాహనతో మంచి నాయకుల ఎంపిక
- ఓటు హక్కు అవగాహనపై భారీ బైకు ర్యాలీ
- కమిషనరు ప్రవీణ్ చంద్

కడప(కలెక్టరేట్), ఏప్రిల్ 27: ప్రజాస్వామ్య దేశంలో విలువైన ఓటు హక్కును వినియోగించుకోవడం పౌరులుగా మన అందరి బాధ్యత అని అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల కంట్రోల్ రూమ్ ప్రత్యేక పర్యవేక్షకుడు, కడప నగర కమిషనరు ప్రవీణ్‌చంద్ అన్నారు. శనివారం సాయంత్రం మన ఓటు మన ధైర్యం, మన భవిత, అన్న నినాదంతో కడప నగర పాలక సంస్థ ఆద్వర్యంలో స్వీప్ కార్యక్రమం జరిగింది. ఓటు హక్కుపై ఓటర్లకు అవగాహన కల్పించే బైక్ ర్యాలీని జిల్లా ఎలక్షన్ కంట్రోల్ రూమ్ ప్రత్యేక పర్యవేక్షకుడు, కమీషనరు ప్రవీణ్‌చంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటు విలువను చాటి చెప్పేందుకు కొత్త ఓటర్లను ప్రోత్సహించడం, పాటు ఓటింగ్ నమోదు ప్రక్రియను మరింత సులభతరం చేయడమే స్వీప్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఓటు అనేది భారత రాజ్యాంగ కల్పించిన హక్కు అని, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకుని ప్రజాస్వామ్య బలోపేతానికి సహకరించాలన్నారు. ఓటు నమోదు చేసుకోవడమే కాకుండా ఎన్నికలు వచ్చినప్పుడు ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా ఓటు హక్కును వినియోగించుకున్నప్పుడే మంచి నాయకులు ఎన్నికై దేశ అభివృద్ధికి దోహదపడిన వారవుతారన్నారు. 18 ఏళ్ల నిండిన వారంతా ఓటు హక్కును పొంది ఆ ఓటు హక్కును బాధ్యతాగా వినియోగించు కోవాలన్నారు. అపుడే దేశంలో పటిష్టమైన నాయకులను ఎన్నుకున్న వారమవుతామన్నారు. జిల్లా వ్యాప్తంగా 16.39 లక్షలకు పైగా ఓటర్లు ఉన్నారని, వీరంతా ఓటును తమ హక్కుగా గుర్తించడంతో పాటు తమ బాధ్యతాగా భావించాలన్నారు. అర్హత ఉన్న వారంతా కచ్చితంగా అవగాహనతో ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాబోయే ఎన్నికల్లో జిల్లాలో 100 శాతం ఓటింగ్ శాతం నమోదయ్యేలా ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు. అనంతరం మతం, జాతి, వర్గం, భాష వంటి తేడాలు లేకుండా ఎటువంటి ఒత్తిళ్లకు ప్రభావితం కాకుండా నిర్భయంగా ఓటు వేస్తామని తెలుపుతూ బ్యానర్‌పై సంతకాలు చేయించారు.

ఆకట్టుకున్న బైకు ర్యాలీ

స్వీప్ కార్యక్రమంలో భాగంగా శనివారం సాయంత్రం నగరంలోని రాజీవ్ మార్గ్ వద్ద నగర కమిషనరు ప్రవీణ్ చంద్ బైకు ర్యాలీ ప్రాంభించారు. ఈ బైకు ర్యాలీ సంధ్య సర్కిల్, ఐటీఐ, బిల్టప్, 2వ గాంధీ బొమ్మ మీదుగా మాసాపేట, అప్సర సర్కిల్, వైజంక్షన్, అంబేద్కర్ సర్కిల్ మీదుగా జరిగింది. చిన్నారులతో నిర్వహించిన సాంస్కృతిక, నృత్య కార్యక్రమం చూపరులను ఆకట్టుకుంది. కార్యక్రమంలో డీటీసీ మీరా ప్రసాద్, స్వీప్ నోడల్ అధికారి నాగేశ్వరరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.





కడప నగరంలో నిర్వహించిన బైకు ర్యాలీలో పాల్గొన్న ప్రజలు... బ్యానరుపై సంతకం చేస్తున్న నగర కమిషనర్ ప్రవీణ్ చంద్

ఎన్నికల ముందే అంజద్ నైతిక ఓటమి

- నా అభ్యర్థిత్వంపై ఆరోపణ సిగ్గు చేటు
- కాంగ్రెస్ అభ్యర్థి అఫ్జల్ ఖాన్

కడప(కలెక్టరేట్), ఏప్రిల్ 27: ఎన్నికలకు ముందే నా అభ్యర్థిత్వంపై నిరాధరమైన ఆరోపణలు చేసిన డిప్యూటీ సీఎం అంజద్‌బాషా నైతికంగా ఓటమిని అంగీకరించి నట్లేనని కడప అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి అఫ్జల్‌ఖాన్ పేర్కొన్నారు. శనివారం కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తన పేరుతో లేని ఆస్తులకు ఆస్థి పన్ను చెల్లించ లేదని, ఇతరత్రా కారణాలతో అబద్ధాలతో ఎన్నికల అధికారులకు అంజద్‌బాషా అభ్యంతరాలు నివేదించడం దారుణమన్నారు. ఎన్నికల్లో తనను ఎదుర్కొన లేక నామినేషన్ల పరిశీలనలో తన పలుకుబడిని ఉపయోగించి దెబ్బతీయాలని ప్రయత్నించారని మండిపడ్డారు. కానీ అందుకు ప్రతిగా తాను దస్తావేజులతో సహా అన్ని ఆధారాలు ఎన్నికల అధికారులకు సమర్పించడం వల్ల ఆ అభ్యంతరాలను అధికారులు తోసిపుచ్చారన్నారు. తదుపరి అభ్యర్థిత్వాన్ని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎన్నికల అధికారులు ప్రకటించారన్నారు. న్యాయమే గెలిచిందన్నారు. అయితే ఇప్పటికి అంజద్‌బాషా కుటిల రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రజలు, మైనార్టీల్లో పట్టు కోల్పోయి తీవ్ర వ్యతిరేఖత ఎదుర్కొంటున్న అంజద్‌బాషా ఈ విధంగా దొడ్డి దారిన దెబ్బ తీసేందుకు ప్రయత్నించడం సిగ్గుచేటన్నారు. ఈసమావేశంలో పీసీసీ మైనార్టీ విభాగపు ఉపాధ్యక్షుడు మహమ్మద్ అలీఖాన్, నగర అధ్యక్షుడు విష్ణు ప్రీతం రెడ్డి,కుళ్లాయప్ప పాల్గొన్నారు



మాట్లాడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి అఫ్జల్ ఖాన్

వైభవంగా మారెమ్మతల్లి గ్రామోత్సవం

కడప (కల్చరల్), ఏప్రిల్ 27: కడప 49వ డివిజన్ ఆలంఖాన్‌పల్లెలో వెలసిన మారెమ్మతల్లి ఆలయ 20వ వార్షికోత్సవం సందర్భంగా ఈనెల 28న ఆదివారం జాతర మహోత్సవం వైభవంగా జరుగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అందులో భాగంగా శనివారం ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం 6 గంటల నుంచి అమ్మవారి గ్రా మోత్సవం నిర్వహించారు. భక్తు లు ఆ తల్లి శరణుకోరుతూ కా య కర్పూరం సమర్పించి మంగళ హారతులిచ్చారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు

రెండో విడత ర్యాండమైజేషన్

కడప(కలెక్టరేట్) ఏప్రిల్ 27: సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి నియమించిన పోలింగ్ సిబ్బందికి, రెండో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ శనివారం నిర్వహించారు. కలెక్టరేట్‌లోని ఎన్ఐసీ కార్యాలయంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విజయరామరాజు, సాధారణ ఎన్నికల పరిశీలకులు కునాల్ సిల్కు సమక్షంలో జరిగింది. ఈ ప్రక్రియ ద్వారా సిబ్బంది, సంబంధించిన టీముల ఏర్పాటు నియోజకవర్గాల వారీగా పూర్తి చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 2035 పోలింగ్ కేంద్రాలకు ఒక్కో పోలింగ్ కేంద్రానికి 6 మంది సిబ్బంది చొప్పున 15 శాతం రిజర్వుతో నియమించామన్నారు. పీవో, ఏపీఓలుగా నియమించిన వారికి రెండో విడత శిక్షణా తరగతులు వచ్చే నెల 2, 3వ తేదీల్లో ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు వారికి కేటాయించిన అసెంబ్లీ నియోజకవర్గ హెడ్ క్వార్టర్స్‌లో జరుగుతాయన్నారు. జిల్లాలో సమస్యాత్మకంగా గుర్తించిన 527 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి రెండో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ ద్వారా ఒక్కో పోలింగ్ కేంద్రానికి ఒక్కో మైక్రో అబ్జర్వర్‌ను కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశామన్నారు. వీరికి సంబంధించిన శిక్షణా తరగతులు మే 1వ తేదీ జిల్లా పరిషత్ కార్యాలయంలో జరుగుతాయన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ గణేష్‌కుమార్, డీఆర్వో గంగాధర్ గౌడ్, సీపీవో వెంకట్రావు, డీఐఓ విజయకుమార్, ఆర్వోలు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ధ్వజస్తంభ ప్రతిష్ఠ

కమలాపురం రూరల్, ఏప్రిల్ 27 : మండల పరిధిలోని ఎర్రగుడిపాడు గ్రామంలో అన్నపూర్ణ విశ్వేశ్వరస్వామి ఆలయంలో నూతనంగా నిర్మించిన ధ్వజస్తంభ ప్రతిష్ఠ, విమాన గోపుర ప్రతిష్ఠ అంగరంగ వైభవంగా నిర్వహించారు. శనివారం ఉదయం గణపతి పూజ, గోపూజ అనంతరం ధ్వజస్తంభ ప్రతిష్ఠ కార్యక్ర మం నిర్వహించారు. మహా కుంకుమార్చన, ధాన్యాధివాసం, అగ్ని ప్రతిష్ఠ, దేవతాధి హోమాలు, మహామంగళహరతి, ప్రసాదంతదితర కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

నేడు కూడా విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చు

కడప (నాగరాజుపేట), ఏప్రిల్ 27 : విద్యుత్ వినియోగదారుల సౌకర్యార్థం 28వతేదీ ఆదివారం కూడా జిల్లా వ్యాప్తంగా విద్యుత్ బిల్లుల వసూలు కేంద్రాలు యదాధతంగా పని చేస్తుందని విద్యుత్‌శాఖ అధికారి రమణ తెలిపారు. కావున ప్రజలు విద్యుత్ బిల్లులు సకాలంలో చెల్లించి సంస్థ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

కడపను స్మార్ట్‌సిటీగా మారుస్తా: భూపేష్‌రెడ్డి

(కడప- ఆంధ్రజ్యోతి): తనను ఎంపీగా గెలిపిస్తే కడపను స్మార్ట్‌సిటీగా మారుస్తానని, కొప్పర్తిలో పరిశ్రమలతో పాటు స్టీలు ఫ్యాక్టరీ పూర్తి చేసి నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తానని కడప టీడీపీ పార్లమెంటు అభ్యర్థి చదిపిరాళ్ల భూ పేష్‌రెడ్డి హామీ ఇచ్చారు.శనివారం సాయంత్రం కడప నగరంలోని నాగరాజుపేటలో పొలిట్ బ్యూరోసభ్యుడు, జిల్లా అధ్యక్షుడు ఆర్.శ్రీనివాసరెడ్డి, కడప అభ్యర్థి మాధవీరెడ్డితో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా భూపేష్‌కు స్థానికులు బాణసంచా పేలుస్తూ హారతితో భారీగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో మోదీ మళ్లీ ప్రధానమంత్రి, రాష్ట్రంలో చంద్రబాబునాయుడే ముఖ్యమంత్రి కేంద్రంలో రాష్ట్రంలో డబుల్ ఇంజను సర్కారే వస్తుందన్నారు. కడప పార్లమెంటు అభ్యర్థిగా నన్నుగెలిపిస్తే కేంద్రంలో, రాష్ట్రంలో తమ ప్రభుత్వాలు ఉంటాయన్నారు. కడపను స్మార్ట్‌సిటీగా మారుస్తా, రాయలసీమకే కడప కూడలి అని, కడపలో ఎయిర్‌పోర్టు కూడా ఉందని, పరిశ్రమలకు కావలసిన భూములు ఉన్నాయన్నారు. నన్ను గెలిపిస్తే కేంద్రం, రాష్ట్రంతో కొట్లాది కడపను స్మార్ట్‌సిటీగా మార్చి పరిశ్రమలు, రోడ్లు, పార్కులు ఇలా అన్నింటికీ స్మార్ట్‌సిటీగా కడపను మారుస్తాను. జగన్ సీఎం అయిన తరువాత కడపకు ఒరిగిందేమీ లేదు. కడపలో తాగునీటి సమస్య లేకుండా చేస్తానన్నారు. కడప నుంచి గల్ఫ్ విదేశాలకు విమానాలను నడిపించాలన్నదే తమ అధినేత చంద్రబాబు కల అని, తాను గెలిస్తే కడప నుంచి నేరుగా గల్ఫ్ దేశాలకు విమానాలు తిప్పుతామన్నారు. జిల్లాలో ఖనిజ సంపద ఉందని, అందుకు తగ్గట్లుగానే పరిశ్రమలు ఏర్పాటు చేస్తాం, కడప ఉక్కు ఫ్యాక్టరీని చేపడతామన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో వచ్చేది ఎన్డీఏ కూటమి కాబట్టి ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిధులు తీసుకువచ్చి కడప జిల్లాను నెంబర్‌వన్ చేస్తామన్నారు. టీడీపీ నేతలు విష్ణువర్ధన్‌రెడ్డి, నిత్యానందరెడ్డి, గౌస్‌బాషా, ఎద్దుల రవి, శ్రావణకుమార్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.





ఓటు వేయమని మహిళలను అభ్యర్థిస్తున్న భూపేష్‌రెడ్డి... అభిమానులతో కడప ఎంపీ అభ్యర్థి

పెద్దాయనతోనే ప్రొద్దుటూరు అభివృద్ధి




35 వవార్డు విజయనగరం వీధి ప్రచారంలో పాల్గొన్న వరదరాజులరెడ్డి, సోములవారిపల్లె పంచాయతీలో ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎంపీపీ రాఘవరెడ్డి

ప్రొద్దుటూరు ,ఏప్రిల్ 27 : వైసీపీ ఐదేళ్ళ కక్షపూరిత అరాచకపాలనను పారద్రోలడానికి టీడీ పీ అభ్యర్థులకు ప్రచారంలో ఇంటింటి ప్రజలు నీరా జనాలు పలుతున్నారని టీడీపీ అభ్యర్థి వరద రాజులరెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక 35 వవార్డు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వరద రాజులరెడ్డి మాట్లాడుతూ సైకిల్ గుర్తుకు ఓటేసి టీడీపీ గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మెన్లు ఆసం రఘురామి రెడ్డి,వీఎస్ ముక్తియార్, మాజీ మున్సిపల్ వైస్‌చైర్మెన్ జబీవుల్లా, కౌన్సిలర్ మురళీ .దర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఈవీ సుధాకర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్‌వద్ది బాలు డు, టీసీ నాయకుడు పగిడేల దస్తగిరి ,ఉట్టిలక్ష్మీనారాయణ, ఉప్పుమల్లి కార్జున. చిట్టే ప్రతాప్, గంగాధర్, బద్వేలు వాసు పాల్గొన్నారు.



నరసింహాపురంలో వరదసమక్షంలో టీడీపీలో చేరిన వైసీపీ కార్యకర్తలు

టీడీపీలో చేరిన వైసీపీ కార్యకర్తలు ..: పెద్దశెట్టి పల్లె పంచాయతీలోని నరసింహాపురంలో వైసీపీకి చెందిన చౌడం చిన్న సుబ్బరాయుడు ఆధ్వర్యం లో మూపురు నాగరాజు, సూరి, సుబ్బరాయుడు తదితరులు మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి సమక్షంలో 30 కుటుంబాలు శనివారం టీడీపీ లో చేరాయి. కార్యక్రమంలోటీడీపీ పట్టణ మాజీ అధ్యక్షుడు ఘంటశాల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ మార్తల లక్ష్మీరెడ్డి, మాజీ కౌన్సిల్లర్లు వద్దిబాలుడు, అమీర్ బేపారి గౌస్ తదితరులు పాల్గోన్నారు.

పెద్దాయనతోనే ప్రొద్దుటూరు అభివృద్ధి..: పెద్దాయన నంద్యాల వరదరాజులరెడ్డితోనే ప్రొద్దుటూరు అభివృద్ధి సాధ్యమని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి సోదరులు హనుమంతరెడ్డి, భార్గవ రెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక 37 వవార్డు ఆర్ట్స్ కాలేజీ రోడ్డు, శ్రీరాంనగర్‌లలో టీడీపీ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమ ంలో మాజీ కౌన్సిలర్ వద్దిబాలుడు , వద్ది ఓబులేసు, మార్తల రఘు ,బోగా శివకళ్యాణి పాల్గొన్నారు.

మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం

ప్రొద్దుటూరు ,ఏప్రిల్ 27 : టీడీపీ అధికారంలోకి వస్తే మహిళలకోసం ఏడాదికి మూడు గ్యాస్ సిలిం డర్లు ఉచితంగా అందజేస్తుందని మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి కుమార్తెలు అనురాధ, అరుణ, కోడ లు మీనా పేర్కొన్నారు. శనివారం 19వవార్డులో ఎన్నికల ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో కౌన్సిలర్ షేక్ మునీర్, హిదాయత్, ఖురేషి పాపా,ఎర్రబల్లె మహబూబ్‌బాషా,నజీర్,విమల, బోగాల లక్ష్మీనారాయణమ్మ,శైలజ ,లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీకి పట్టం కట్టండి

ప్రొద్దుటూరు,ఏప్రిల్ 27 : వైసీపీని ఓడించి టీడీపీకి పట్టం కట్టాలని మాజీ ఎంపీపీ ఎన్.రాఘవరెడ్డి పేర్కొన్నారు. శనివారం సోములవారిపల్లె నాగేంద్ర నగర్ ఏరియాలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రొద్దుటూరులో రాచమల్లును ఓడించి పెద్దాయన నంద్యాల వరదరాజుల రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సీతారామిరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, లక్ష్మణ్, రాముడు, భరత్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, భైరవుడు గంగాధర్, యనమల సుబ్బిరెడ్డి పాల్గొన్నారు.

ముస్లింల ద్రోహి జగన్

ప్రొద్దుటూరు,ఏప్రిల్ 27 : జగన్ ముస్లింలను జగన్ అన్నివిధాల మోసం చేశాడని మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి కుమార్తెలు అనురాధ, అరుణమ్మ, కోడలు మీనా పేర్కొన్నారు. శనివారం 18 వవార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వరద మనుమరాళ్ళు కోమల్ చమేలి, శిల్ప, వసంత, రమణి, మాజీ కౌన్సిలర్ జిలాన్, నూరి ఖాదర్‌బాషా, అల్తాఫ్,అన్సర్, రమేష్ కటారిమధు, బోగాల లక్ష్మీనారాయణ, శైలజ తదితరులు పాల్గొన్నారు.

జగనాసుర రక్తపాత పాలనను అంతం చేయాలి : వరద



ప్రొద్దుటూరు,ఏప్రిల్ 27 : రాష్ట్రంలో జగనాసుర రక్తపాత పాలనను అంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డిపిలుపు నిచ్చారు. శనివారం స్థానిక టీడీపీ కారాలయంలో బీజేపీ, జనసేన కూటమి నేతలతో కలిసి మాట్లాడుతూ రాష్ట్రంలో ఒక క్రిమినల్ ముఖ్యమంత్రిగా పరిపాలించే రోజులు రావడం రాష్ట్ర ప్రజల దౌర్భాగ్యమన్నారు. సొంత బాబాయి వివేకానందరెడ్డిని చంపిన అవినాశ్ రెడ్డికి టికెట్ ఇచ్చారన్నారు. అవినాశ్‌ను సీబీఐ అరెస్టు కాకుండా స్వయం గా జగన్‌తన ప్రభుత్వ అధికారాలన్నింటినీ వాడుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లాప్రధాన కార్యదర్శి కోనేటి క్రిష్ణ ప్రదీప్‌రెడ్డి, జనసేన ప్రతినిధి శివకుమార్ పాల్గొన్నారు.



ప్రచారంలో పాల్గొన్న వరద సోదరులు, కుమార్తెలు

ఇంటింటి ప్రచారం... మరో వైపు చేరికలు

ప్రచారంలో దూసుకుపోతున్న పుట్టా సుధాకర్‌యాదవ్

మైదుకూరు, ఏప్రిల్ 27 : టీడీపీ అభ్యర్థి పుట్టా సుధాకర్‌యాదవ్ ఓ వైపు ఇంటింటి ప్రచారం చేస్తూ మరో వైపు వైసీపీ అసమ్మతివాదులను పార్టీలోకి చేర్చుకుంటూ ఎన్నికలకు సిద్ధమవుతున్నారు. ఎన్నికల ప్రచారంలో తల మునకలై ముందుకు సాగుతున్నారు. ఈ క్రమంలో శనివారం ఉదయం పట్టణంలోని 15 వార్డులో ఇంటింటి ప్రచారానికి శ్రీకారం చుట్టారు. సైకిల్ గుర్తుకు ఓట్లేసి గెలిపించాలన్నారు. టీడీపీ విడుదల చేసిన మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు.

వైసీపీకి చెందిన 50 కుటుంబాలు చేరిక..: స్థానిక 15 వార్డు వినాయకనగర్‌లో వైసీపీకి చెందిన దాదాపు 50 కుటుం బాల వారులో టీడీపీలోకి చేరారు. బండి సుబ్బరాయుడు, బండి రాజ వారి అనుచర 50 కుటుంబాల వారు ఇంటింటి ప్రచారం చేస్తున్న పుట్టా సుధాకర్‌యాదవ్ సమక్షంలో టీడీపీలో చేరారు.

అభివృద్ధి కావాలంటే పుట్టాకే ఓటు వేయాలి

ఖాజీపేట, ఏప్రిల్ 27: గ్రామాలు అభివృద్ధి చెందాలంటే టీడీపీ అభ్యర్థి పుట్టా సుధాకర్‌యాదవ్‌కు ఓట్లు వేయాలని టీడీపీ మండలాధ్యక్షుడు లక్ష్మీరెడ్డి, ఇన్‌చార్జి వెంకటస్వామి అన్నారు. శనివారం మండల పరిధిలోని కూనవారిపల్లె పంచాయతీలోని సీతానగరంలో మామిళ్ళ క్రిష్ణారెడ్డి, సుబ్బిరెడ్డి, గంగిరెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించగా చెన్నముక్కపల్లె పంచాయతీ లోని సి.కొత్తపల్లె, కొత్తనెల్లూరు గ్రామాల్లో మండలాధ్యక్షుడు లక్ష్మీరెడ్డి ఆధ్వర్యంలో ప్రచారాలు జోరుగా చేపట్టారు. టీడీపీ నాయకులు గోవిందురెడ్డి, మురళీమోహన్‌రెడ్డి, జలీల్, బాలకొండారెడ్డి, శ్రీనివాసులు, క్రిష్ణారెడ్డి, సుబ్బిరెడ్డి, హబీబ్, హర్షద్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మీదేవి, సుబ్బరాయుడు, శ్రీనివాసులు, రామాంజులరెడ్డి, గురివిరెడ్డి, ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

దువ్వూరు(మైదుకూరు)..: దువ్వూరు మండలంలోని ఇడమడకలో టీడీపీ అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ శనివారం ఇంటింటి ప్రచారం చేపట్టారు.

70 కుటుంబాలు చేరిక...: ఇడమడకకు చెందిన వైసీపీ నాయకులకు చెందిన దాదాపు 70 కుటుంబాల వారు టీడీపీలోకి చేరారు. ఇంటింటి ప్రచారం చేస్తున్న టీడీపీ అభ్యర్థి పుట్టా సుధాకర్‌యాదవ్ వద్దకు వైసీపీ నాయకులు గుత్తి లక్ష్మీనారాయణ, భూపతి, ముద్దం ప్రసాద్, వెంకట సుబ్బయ్య, నరసింహయ్య, వీరయ్య, కొండయ్య వారు అనుచరులైన దాదాపు 70 కుటుంబాల వారిని పుట్టా సుధాకర్‌యాదవ్ టీడీపీలోకి చేర్చుకున్నారు.

బాకరాపేటలో 20 కుటుంబాలు చేరిక..: దువ్వూరు మండలంలోని బాకరాపేటకు చెందిన వైసీపీ నాయకులు ఓబులేసు, శ్రీనివాసులు, బాలరంగ, దస్తగిరి, రమణ, చంద్ర అనుచరులైన దాదాపు 20 కుటుంబాల వారిని శనివారం సాయంత్రం టీడీపీ అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ టీడీపీలోకి చేర్చుకున్నారు. అనంతరం ప్రచారం నిర్వహించారు.



మైదుకూరులో టీడీపీలో చేరిన వైసీపీ నాయకులు



దువ్వూరు మండలం బాకరాపురంలో టీడీపీలోకి చేరుతున్న వైసీపీ నాయకులు



ఖాజీపేట మండలం సి.కొత్తపల్లెలో ప్రచారం చేస్తున్న టీడీపీ నాయకులు

దువ్వూరులో వైసీపీ నాయకులు చేరిక..: మండల కేంద్రమైన దువ్వూరులో 12వ వార్డుకు చెందిన పలువురు వైసీపీ నాయకులు టీడీపీలో చేరారు. ఈపూరు సత్యం, ఆరవేటి శ్రీకాంత్, శివనాగేష్, కిషోర్, నాగేశ్వరరావు, భారతి, నీలవతి తదితరులు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న టీడీపీ అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో టీడీపీలో చేరారు.

ఎమ్మెల్యేగా పుట్టాను గెలిపించండి

బ్రహ్మంగారిమఠం, ఏప్రిల్ 27 : మైదుకూరు నియోజకవర్గం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా సుధాకర్‌యాదవ్‌ను ఎమ్మెల్యేగా గెలిపించాలంటూ శనివారం మండల ఎన్నికల ప్రచార సమన్వయ కర్త పుట్టా ఆనంద్ యాదవ్ ఆధ్వర్యంలో జౌకుపల్లె, భాకరాపేట, బొగ్గులవారిపల్లెలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, ముడుమాల పోలిరెడ్డి, టీడీపీ జిల్లా కార్యదర్శి బసిరెడ్డి పోలిరెడ్డి, బసిరెడ్డి జయరామిరెడ్డి, బసిరెడ్డి బాలదుగ్గిరెడ్డి, బసిరెడ్డి రామచంద్రారెడ్డి, మల్లికార్జునరెడ్డి, మీసాల దుగ్గిరెడ్డి, ఎల్,రమణారెడ్డి, లగసాని గంగరాజు, నాగరాజు,రాజేశ్వర్‌రెడ్డి, నేలటూరు రాజారెడ్డి, దాసు, మన్నెం నాగేశ్వర్‌రెడ్డి, మణ్యం శంకర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ రమేష్, సర్పంచ్ వేమిరెడ్డి మునిరెడ్డి, నాగయ్య, చెన్నయ్య, రామచంద్రారెడ్డి, చిన్నా, సుబ్రమ ణ్యం, బాలయ్య, లగసాని వీరయ్య, శివ, నాగేంద్ర, సుధాకర్, గురయ్య పాల్గొన్నారు.

చాపాడు..: ఎన్నికల్లో మైదుకూరు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి పుట్టా సుధాకర్‌యాదవ్‌ను గెలిపించాలని జనసేన పార్టీ ఇన్‌చార్జి మల్లోత్ర కోరారు. రాజుపాళెం గ్రామంలో శనివారం రాత్రి ఆయన ఇంటింటి ప్రచారం చేశారు. సుధాకర్‌యాదవ్‌ను గెలిపిస్తే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తారని గ్రామస్థులకు వివరించారు. టీడీపీ నాయకులు గోర్ల సుబ్బరాయుడు, పసల రమణ, గంగరాజు, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలోకి మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్



మైదుకూరు రూరల్ ఏప్రిల్ 27 : టీడీపీలో ఎన్నికల ప్రచారం జోరందు కుంది, వైసీపీ నుంచి టీడీపీలోకి వల సలు జోరుగా సాగుతున్నాయి. మండలంలోని అన్నలూరు గ్రామానికి చెందిన మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాచిరెడ్డి పుట్టారెడ్డి శనివారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో మైదుకూరు కూటమి అభ్యర్థి పుట్టా సుధాకర్‌యాదవ్ సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకొన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన ఇన్‌చార్జ్ మల్లోత్ర,పార్టీ పట్టణ అధ్యక్షుడు దాసరిబాబు, భీమయ్య, కొండాబాస్కర్‌రెడ్డి,శీర్లనాగమోహన్, రామచంద్ర నాయుడు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థులను గెలిపించండి : భూపేశ



ముద్దనూరులో టీడీపీలో చేరిన వారితో కడప టీడీపీ ఎంపీ అభ్యర్థి భూపేశ్‌రెడ్డి

ముద్దనూరు ఏప్రిల్27:మండల పరిధి కొలవలి, సోంపల్లి గ్రామానికి చెందిన వారు శనివారం టీడీపీ ఎంపీ అభ్యర్థి భూపేశ్‌రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. వారికి భూపేశ్‌రెడ్డి టీడీపీ కండువా వేసి పార్టీలోనికి ఆహ్వానించారు. ప్రతి కార్యకర్త ఎన్డీయే అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు చింతా శివరామిరెడ్డి, శెట్టివారిపల్లె లక్ష్మీనారాయణ, సుమన్,ఉప్పలూరు శివరామిరెడ్డి, తులశయ్య టీడీపీ ,బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్డీయే కూటమి అభ్యర్థులను గెలిపించండి

ముద్దనూరు ఏప్రిల్27:రాష్ట్రాభివృద్ధి కోసం ఎన్డీయే కూటమి అభ్యర్థులు బీజేపీ అభ్యర్థి ఆదినారాయణరెడ్డి, టీడీపీ ఎంపీ అభ్యర్థి భూపేష్‌రెడ్డిలను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని భూపేష్‌రెడ్డి మేనమామ జయసింహారెడి, ఆదినారాయణరెడ్డి తనయుడు సుధీర్‌రెడ్డి ప్రజలను కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మాదన్నగారిపల్లె, కొలవలి గ్రామ పంచాయతీల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. స్థానిక బీజేపీ నాయకులతో కలిసి ప్రతి ఇంటి వద్దకు వెళ్లి కమలం గుర్తు పై ఓటువేసి ఆదినాయణరెడ్డిని, సైకిల్ గుర్తు పై ఓటువేసి ఎంపీ అభ్యర్థి భూపేష్‌రెడ్డిని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీయే నాయకులు ఉప్పలూరు మాజీ ఉపసర్పంచ్ గోపాలక్రిష్ణయ్య మాదన్నగారిపల్లె మాజీ సర్పంచ్ మాబు,కొలవలి మాజీ సర్పంచ్ తులశయ్య,రామాంజనేయరెడ్డి,టీడీపీ,బీజేపీ, జనసేన కూటమి నాయకులు పాల్గొన్నారు.

పెద్దముడియం..: జమ్మలమడుగు నియోజకవర్గంలో ఎన్‌డీఏ కూటమి తరఫున ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న ఆదినారాయణరెడ్డి, పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేస్తున్న భూపేశ్‌రెడ్డిని గెలిపించాలని చదిపిరాళ్ల గోవర్ధనరెడ్డి కోరారు. ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి గుర్తు కమలంపై, ఎంపీ అభ్యర్థి భూపేష్‌రెడ్డి గుర్తు సైకిలు గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని నాయకులు పెద్దముడియంమండలంలోని పాలూరు, నాగరాజుపల్లెల్లో ప్రచారం నిర్వహించారు.

కొండాపురం..: రాబోయే ఎన్నికల్లో ఎన్డీయే కూటమి తరఫున జమ్మలమడుగు ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆదినారాయణరెడ్డిని, కడప ఎంపీ అభ్యర్థిగా భూపేష్‌రెడ్డిలను గెలిపిస్తేనే గండికోట ముంపువాసులకు న్యాయం జరుగుతుందని మండల బీజేపీ ఇన్‌చార్జి దేవగుడి శివనారాయణరెడ్డి తెలిపారు.కొండాపురం పట్టణంలో శనివారం ఆయన ఇంటింటికి ప్రచారం నిర్వహించారు.మే 13 న జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థికి కమలం గుర్తుపైన,ఎంపీ అభ్యర్థికి సైకిల్ గుర్తుపైన ఓటు వేసి గెలిపించాలని కోరారు.కూటమి గెలిస్తేనే రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు పరిశీలన



బద్వేలులో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

బద్వేలు, ఏప్రిల్ 27: నియోజకవర్గంలో ఎన్నికలు సక్రమంగా నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం నియమించిన ఎన్నికల పరిశీలకులు భానుదాసు పాల్వే శనివారం పట్టణంలోని ఎన్నికల కార్యాలయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఎన్నికల అధికారులతో నియోజకవర్గంలోని పరిస్థితులపై ఆరా తీశారు. అనంతరం సమస్యాత్మకంగా ఉన్నాయన్న సమాచారంతో ఆయన పరిశీలించి ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలు జరగ కుండా ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించేందుకు అవసరమైన బందోబస్తు ఏర్పాట్లు చేయాలని ఆయన పలు సలహాలు, సూచనలు అధికారులకు జారీ చేశారు. ఈ కార్యకమంలో బద్వేలు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆకుల వెంకటరమణ, ఎన్నికల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

అట్లూరు..: మండలంలోని సమస్యాత్మక పోలిం గ్ కేంద్రాలను కేంద్ర ఎన్నికల పరిశీలకులు శనివారం భానుదాస్ పాల్వే అట్లూరు, కామసముద్రం, ఎస్.వెంకటాపురం పోలింగ్ కేంద్రా లను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల స్థితి గతుల గురించి బద్వేలు ఆర్డీవో ఆకుల వెంకటరమణ వివరించారు. పోలింగ్ కేంద్రాల పరిశీలనలో మైదుకూరు డీఎస్పీ విజయ కుమార్, బద్వేలు రూరల్ సీఐ విక్రంసింహ, గోపవరం ఎస్ఐ రవికుమార్, అట్లూరు డిప్యూటీ తహసీల్దారు శివ శంకర్, అట్లూరు ఎఎస్ఐ మోహన్‌బాబు, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

కూటమి గెలుపుతోనే అభివృద్ధి సాధ్యం




అట్లూరు మండలం జి.కొత్తపల్లెలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బొజ్జ రోశన్న, బద్వేలు...రూపరాంపేటలో ప్రచారం చేస్తున్న అరుణమ్మ

బద్వేలుటౌన్,ఏప్రిల్27 : ఒక్క అవకాశం ఇచ్చి కూటమి అభ్యర్థి బొజ్జ రోశన్నను గెలిపిస్తే అభివృద్ధి సాధ్యమవుతుందని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ రోశన్న సతీమణి బొజ్జ అరుణమ్మ, టీడీపీ నాయకులు రాగిమానుప్రతాప్‌కుమార్ అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని రూపరాంపేటలో ఇంటింటికి తిరిగి బొజ్జ రోశన్నకు కమలం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. వైసీపీ నాయకులు మోసపూరిత హామీలతో అధికారంచేపట్టి వాటిని మరిచారని, నేడు ఓటుతోనే వారికి బుద్ధిచెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో సింగసాని విజయ్‌కుమార్, రాగిమాను ప్రతాప్‌కుమార్, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు మాచుపల్లె లక్ష్మీదేవి, వెంకటేశ్వర్లు, సురేంద్ర, సింగంశెట్టి వెంకటసుబ్బయ్య, హబీబున్నీసా తదితరులు పాల్గొన్నారు.

అట్లూరు..: అట్లూరు మండలంలోని కుంభగిరి, జి.కొత్తపల్లె ఎస్సీ కాలనీ, కుంభగిరి ఎస్సీ కాలనీల్లో శనివారం స్థానిక నాయకులు పాలకొండ రాజశేఖర్, ఎన్.సుబ్బారెడ్డి, ఎల్.నారాయణరెడ్డి ఆధ్వర్యంలో బద్వేలు బీజేపీ అభ్యర్థి రోశన్న ఇంటింటికీ తిరిగి ప్రచారం కార్యక్రమం చేపట్టారు.బీజేపీ కమలం గుర్తుకు, కడప ఎంపీ అభ్యర్థి భూపేశ్‌రెడ్డికి సైకిలు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. ఎన్‌డీఏ కూటమి ప్రవేశపెట్టిన పథకాల గురించి వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు పి.మల్లికార్జునరెడ్డి, నాయ కులు ఎం.సూర్యనారాయణరెడ్డి, ఎంపీపీఇన్‌ఛార్జ్ రెడ్డయ్య, జయక్రిష్ణారెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, క్రిష్ణారెడ్డి, శివ, పి.రాజగోపాల్‌రెడ్డి, పుల్లారెడ్డి, శివశంకర్, జయరాంరెడ్డి, పి.నరసింహ, అయ్యవారయ్య, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు .

పోరుమామిళ్ల..: కూటమి అభ్యర్థి రోశన్నగెలుపు కోసం టీడీపీ నాయకులుఎన్నికల ప్రచారం చేశారు. శనివారం మండలంలోని తిమ్మారెడ్డిపల్లె పంచాయతీ పరిధిలో తోకలపల్లె, కప్పలపల్లె ప్రాంతాల్లో టీడీపీ నాయకులు రావూరి నాగభూషణం, ఆర్ఎల్‌రెడ్డి ఎన్నికల ప్రచారం చేశారు. కూటమి అభ్యర్థిగాపోటీ చేస్తున్న బొజ్జ రోశన్నను గెలిపించాలని ఇంటింటి ప్రచారం చేస్తూ మేనిఫెస్టోలోని పథకాలను ప్రజలకు వివరించారు.

రైతులపై చిత్తశుద్ధి లేని వైసీపీ ప్రభుత్వం



పోరుమామిళ్ల, ఏప్రిల్ 27 : దేశానికి పట్టెడన్నం పెట్టే రైతన్నలపై వైసీపీ ప్రభుత్వానికి చిత్తశుద్ధిలేదని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు తిప్పలూరు రామ సుబ్బారెడ్డి వైసీపీ ప్రభుత్వ వైఖరిపై మండిపడ్డారు. శనివారం పోరుమా మిళ్లలోని టీడీపీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ బద్వేలు, మైదుకూరు నియోజకవర్గరైతాంగం జగన్ పాలనలో భారీ నష్టాలు చూశారన్నారు. ప్రజలుఓటు అనే ఆయుధంతో రాబోవు ఎన్నికల్లో వైసీపీని సాగనంపాలన్నారు. బద్వేలు నియోజకవర్గం పారిశ్రామికంగా అభివృద్ధి చెందాలంటే బీజేపీ అభ్యర్థి బొజ్జ రోశన్నను గెలిపించాలన్నారు. రోశన్న గెలిస్తే బద్వేలులో అభివృద్ధి జరుగుతుంద న్నారు. చాలా ప్రాజెక్టులు మధ్యలోనే ఆగాయన్నారు. చాలా గ్రామాల్లో నీటి వనరులు లేక పంటలు ఎండిపోతున్నాయని, తాగడానికి నీరు లేక చాలా గ్రామాల్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. మైదుకూరు ప్రాంతంలో 500 అడుగులు పైగా వేసినా నీరు పడడంలేదు. అరటి తోటలకు నీరందక ఎండిపోయే దశకు చేరుతున్నాయన్నారు. పథకాలేమో బీజేపీవి, పబ్లిసిటీ వైసీపీదన్నారు. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకుని ప్రజలు వైసీపీ నాయకులకు బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో కిసాన్ సెల్ కార్యదర్శి పందరి, మైనార్టీ సెల్ కార్యదర్శి షకీలాబేగం, ప్రభుకుమార్, వర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




బద్వేలు... ప్రచారం నిర్వహిస్తున్న అరుణమ్మ, పోరుమామిళ్ల మండలం తిమ్మారెడ్డిపల్లెలో ప్రచారం చేస్తున్న టీడీపీ నేతలు

చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

జమ్మలమడుగు, ఏప్రిల్ 27: చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జమ్మలమడుగు జూనియర్ సివిల్‌జడ్జి ఎస్.భార్గవి సూచించారు. శనివారం జమ్మలమడుగు పట్టణంలోని సబ్‌జైలును జడ్జి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సబ్‌జైలులో రిమాండ్ ఖైదీలతో ఆమె మాట్లాడారు. జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని జూన్ 29వ తేదీన ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జైలు సూపరింటెండెంట్ హర్షవర్ధన్‌రెడ్డి, న్యాయవాదులు భూతమాపురం సుబ్బారావు, లోక్ అదాలత్ సభ్యురాలు సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

'జగన్ ప్రభుత్వాన్ని చిత్తుగా ఓడిస్తాం'

మైదుకూరు, ఏప్రిల్ 27 : నిరుద్యోగుల ఓట్లతో అధికారం చేపట్టిన సీఎం జగన్ ప్రభుత్వాన్ని చిత్తుగా ఓడిస్తామంటూ నిరుద్యోగ చైతన్య యాత్ర జేఏసీ నాయకులు పేర్కొన్నారు. నిరుద్యోగులకు జగన్ ప్రభుత్వం చేసిన మోసాలపై నిరుద్యోగుల్లో చైతన్యం తెచ్చేందుకు ఈ యాత్ర చేపట్టినట్లు రాష్ట్ర అధ్యక్షుడు ఓబులేసు పేర్కొన్నారు. శనివారం స్థానిక అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పించిన అనంతరం జగన్ ప్రభుత్వం చేపట్టిన మోసాలపై కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు టీయన్‌ఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొజ్జా తిరుమలేష్, నాయకులు రెడ్డయ్య, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

'జగన్ పాలనలో క్రైస్తవులకు తీవ్ర అన్యాయం'

ప్రొద్దుటూరు టౌన్, ఏప్రిల్ 27: జగన్ అయిదు సంవత్సరాల పాలనలో క్రైస్తవులకు తీవ్ర అన్యాయం జరిగిందని జిల్లా ఇండిపెండెంట్ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెల విజయభాస్కర్ పేర్కొన్నారు. శనివారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అరకొర బడ్జెట్ కేటాయించి క్రైస్తవులను ఇబ్బంది పెట్టిందని విమర్శించారు. వైఎస్ షర్మిల అన్ని వర్గాలవారిని కలుపుకుపోతున్నారని కడప ఎంపీగా పోటీ చేస్తున్న ఆమెకు మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. సీపీఐ రాష్ట్ర సభ్యుడు జి.ఈశ్వరయ్య మాట్లాడుతూ దేశంలో రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్ఛను హరించే విధంగా పాలన సాగుతోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిషప్ సంతోష్‌కుమార్, పాస్టర్లు ప్రభుదాస్, లాజర్, కిశోర్, రాజేష్, డేవిడ్, రాజ్, జాన్, పాల్ పాల్గొన్నారు.

ఆదరించండి

జమ్మలమడుగు, ఏప్రిల్ 27: జమ్మలమడుగు నియోజకవర్గం అభివృద్ధి కోసం కృషి చేసిన వారిని ఆదరిం చాలని జమ్మలమడుగు ఎన్డీయే కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి కోరారు. శనివారం జమ్మలమడుగులోని అలంకార్ ఫంక్షన్ హాలులో నియోజకవర్గంలోని రజకసంఘం వారిచే ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం జరిగింది. ఎంపీ అభ్యర్థిగా భూపేశ్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు ఓటు వేసి ఓటర్లు గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రజకసంఘం నాయకుడు చెన్నప్ప, టీడీపీ నాయకులు పొన్నతోట శ్రీను, కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఓటు అడిగే హక్కు వైసీపీ నేతలకు లేదు

జమ్మలమడుగు, ఏప్రిల్ 27: ఓటర్లను ఓటు అడిగే హక్కు వైసీపీ నేతలకు ముఖ్యంగా జగన్‌రెడ్డి, అవినాశ్‌రెడ్డి, సుధీర్‌రెడ్డికి లేదని జమ్మలమడుగు ఎన్డీయే కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి విమర్శించారు. శనివారం జమ్మలమడుగులోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజేష్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.